# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 09 సంచిక :304 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: శనివారం 15-02-2025 | పేజీలు:4 వెల: 2.00


## తహసీల్దార్ డిజిటల్ అరెస్టు.. 3.3 లక్షలు కాజేసిన సైబర్‌నేరగాళ్లు

హైదరాబాద్, సైబర్‌నేరగాళ్లు రూట్ మార్చారు.. సీబీఐ అధికారులమంటూ ఇప్పటివరకు సాధారణ ప్రజలను మోసం చేశారు. మోసగాళ్లు..ఇప్పుడు ప్రభుత్వ ఉద్యోగులను లక్ష్యంగా చేసుకున్నారు. ఏసీబీ అధికారులంటూ కొత్తగా అవతారమెత్తి తహసీల్దార్లను డిజిటల్ అరెస్టు చేస్తున్నారు. యాదాద్రి జిల్లాలో పనిచేసే ఒక తహసీల్దార్‌కు సైబర్‌నేరగాళ్లు ఫోన్ చేశారు. తాము ఏసీబీ నుంచి మాట్లాడుతున్నామంటూ చెప్పారు.అదే పనిచేసే ఒక ఉద్యోగి ఏసీబీకి దొరికిపోయాడు, అయితే అతడు తీసుకున్న లంచంలో మీ పాత్ర కూడా ఉందని మీపై కూడా కేసు నమోదు చేశారు. చేస్తున్నామంటూ బెదిరించారు. ముందుగా సెల్‌ఫోన్‌ను స్విచాఫ్ చేసి మరో నంబర్ నుంచి మాట్లాడాలని చెప్పారు. వెంటనే సదరు తహసీల్దార్ తన కుటుంబ సభ్యుల ఫోన్ నెంబర్‌తో సైబర్ నేరగాళ్లకు ఫోన్ చేశాడు, లంచం వ్యవహారంలో తనకు ఎలాంటి సంబంధం లేదంటూ బతిమాలాడు.దీంతో... కేసు నమోదు కాకుండా ఉండాలంటే ఫలాన ఖాతాకు డబ్బు పంపించడం తోపాటు నేరస్తులు సూచించారు.

# ఏపీలో బర్డ్ ఫ్లూ కలకలం..



అమరావతి,ఏపీలో బర్డ్ ఫ్లూ కలకలం నేపథ్యంలో ఏపీ సర్కార్ అలర్ట్ అయ్యింది. రాష్ట్రంలో రెండు మూడు జిల్లాల్లో కోళ్ళకు వ్యాపించిన బర్డ్ ఫ్లూ వ్యాధిని నివారించేందుకు ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోంది. గిరిజన గురుకులాల మెనూలో చికెన్ నిలిపివేతకు నిర్ణయం తీసుకుంది. తదుపరి ఉత్తర్వులు ఇచ్చే వరకు గురుకులాలు, EMRS స్కూళ్లకు చికెన్ నిలిపేశారు. చికెన్ స్థానంలో ఏదైనా శాకాహార కూర పండ్లు, స్వీట్లు అందించాలని సూచించారు. అయితే ప్రజలెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి. వ్యాధి నివారణకు తీసుకోవాల్సిన చర్యలు, చనిపోయిన కోళ్ళను సక్రమంగా పూడ్చిపెట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టర్లు, పశు సంవర్ధక శాఖలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.మరోవైపు ఆంధ్రప్రదేశ్‌లో బర్డ్‌ఫ్లూ తీవ్రంగా ఉన్న ప్రాంతాలను రెడ్‌జోన్‌ల్‌గా గుర్తించి.. అక్కడ చికెన్ అమ్మకాలపై నిషేధాజ్ఞలు జారీ చేశారు. కోళ్లు, పౌల్ట్రీ ఉత్పత్తులపై నిఘా పెంచారు. తాజాగా కర్నూలు జిల్లా నర్సింగరావుపేటలో బర్డ్‌ఫ్లూ నిర్ధారణ కావడంతో.. పౌల్ట్రీ యజమానులను అప్రమత్తం చేశారు అధికారులు. పౌల్ట్రీ నుంచి కిలోమీటర్ వరకు రెడ్‌జోన్‌గా ప్రకటించారు. బర్డ్‌ఫ్లూ వ్యాప్తి చెందకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రెడ్‌జోన్ పరిధిలో కోళ్లు, గుడ్ల అమ్మకాలపై నిషేధం విధించారు. చుట్టూ 10 కి.మీ. వరకు సర్వే చేయాలని నిర్ణయం తీసుకున్నారు. పలు చికెన్ సెంటర్లపై అధికారులు తనిఖీలు చేశారు. ఎక్కడికక్కడ నిఘా ఏర్పాటు చేశారు. వారంరోజుల పాటు గుడ్లు, చికెన్‌పై నిషేధం విధించారు.ఇదిలా ఉంటే.. బర్డ్ ఫ్లూ ఒకవేళ మనుషులకు సోకితే లక్షణాలు ఇలా ఉంటాయని డాక్టర్లు చెప్పారు. జ్వరం వచ్చి శరీర ఉష్ణోగ్రత గణనీయంగా పెరుగుతుంది. తీవ్రమైన గొంతు నొప్పి, పొడిదగ్గు రావచ్చు. తలనొప్పి %ద% అలసటగా ఉంటుంది. శరీరమంతా నొప్పి, గందరగోళం, తీవ్ర అలసట అనిపించవచ్చు. శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, ఛాతీ నొప్పి అనిపించవచ్చు. కొంత మందికి మలబద్ధకం లేదా వాంతులు, విరేచనాలు కనిపించవచ్చు. శరీరమంతా కండరాల నొప్పితో బాధపడొచ్చు. కళ్ళు ఎర్రబడటం, నీరు కారడం వంటి లక్షణాలు రావచ్చు.

# తెలంగాణ బీజేపీలో తుపాన్.. రాజాసింగ్ వ్యాఖ్యలతో పార్టీలో కలకలం



హైదరాబాద్, జిల్లా అధ్యక్షుల ఎంపిక తెలంగాణ బీజేపీలో చిచ్చు పెట్టిందా? సీనియర్ నేతలు నిరసన రాగాలు వినిపిస్తున్నారా? ఈ జాబితాలో ఒకొక్కరుగా బయటకు వస్తున్నారా? పార్టీ సీనియర్, ఎమ్మెల్యే రాజాసింగ్ చేసిన కామెంట్స్ ఆ పార్టీలో దుమారం రేపుతున్నాయా? రేపో మాపో ఆయన బాటలో మరికొందరు నడవబోతున్నారా? అవుననే సంకేతాలు బలంగా వినిపిస్తున్నాయి.

పార్టీలో చిచ్చు?

తెలంగాణా బీజేపీ నేతల్లో కీలకమైన రాజాసింగ్ ఒకరు. చెప్పాల్సింది ఆయన ఏదైనా సూటిగా చెప్పేస్తారు. ఎవరు ఏమనుకున్నా పట్టించుకోరు. మనసులోని భావాలను అప్పుడప్పుడు బయటపెడతారు. పార్టీ పరంగా, ఆయనకు చిక్కులు ఎదురైన సందర్భాలు లేకపోలేదు. మళ్లీ వార్తల్లోకి వచ్చేశారాయన. పార్టీలో జరుగుతున్న లుకలుకలపై నోరు విప్పారు.. మొత్తమంతా బయటపెట్టేశారు. దీంతో బీజేపీలో ఏం జరుగుతోందన్న అప్పుడే మొదలైంది.తెలంగాణాలో జిల్లా అధ్యక్షుల పోస్టులను భర్తీ చేస్తోంది ఆ రాష్ట్ర యూనిట్. ఇప్పటికే కొందర్ని పార్టీ నియమించింది. మరికొందరి ఎంపికపై తీవ్రంగా కసరత్తు జరుగుతోంది. నల్గొండ అధ్యక్షుడి ఎంపికపై కొందరు నేతలు ఆందోళనలు చేస్తున్నారు. చాలా జిల్లాల్లో బీజేపీ అధ్యక్షుల ఎంపికపై కొందరు సీనియర్లు అసంతృప్తితో రగిలిపోతున్నారు. కాకపోతే అందరూ సైలెంట్‌గా వుంటున్నారు.

ఏం జరిగింది?

లేటెస్ట్‌గా గొల్కొండ జిల్లా బీజేపీ అధ్యక్ష పదవి వ్యవహారం దుమారం మొదలైంది. ఆ పదవిని ఎస్సీ లేదా బీసీ వర్గానికి చెందిన నేతలకు ఇవ్వాలని తాను సూచించినట్టు ఎమ్మెల్యే రాజాసింగ్ చెప్పారు. ఎంఐఎంతో కలిసి తిరిగేవారికి ఆ పదవి ఇవ్వడంపై మండిపడ్డారు. ఆవేశంతో రగిలిపోయిన ఆయన కీలక నేతలకు ఫోన్ చేసి దీనిపై ప్రశ్నించారు. ఆ విషయం తమకు తెలీదని తప్పించుకునే ప్రయత్నం చేశారు.ఎమ్మెల్యే రాజాసింగ్ ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. తాను బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎంలతో యుద్ధం సాగిస్తూ వచ్చానన్నారు. ఇప్పుడు సొంత పార్టీతో యుద్ధం చేయాల్సిరావడం దురదృష్టకరమన్నారు. జిల్లా అధ్యక్ష పదవి అనేది ఎమ్మెల్యే లేదా ఎంపీ సూచించిన వ్యక్తికి ప్రతీ చోటా ఇవ్వడం జరుగుతోందన్నారు. పార్టీలో తన సూచనలను ఎందుకు పక్కన పెట్టారన్న దానిపై రుసరుసలాడారు.జీవితంలో ఎప్పటివరకు ధర్మ ప్రచారం చేస్తున్నారని, బ్రోకరిజం తాను నేర్చుకోలేద న్నారు. అలాంటి కొందరి వల్లే పార్టీ వెనుకబడిందని హాట్ కామెంట్స్ చేశారు. తెలంగాణలో బీజేపీ ఎప్పుడో అధికారంలోకి రావాల్సిందని, రిటైరైన వ్యక్తుల వల్ల బీజేపీ ప్రభుత్వం వచ్చే అవకాశం లేదని కుండబద్దలు కొట్టేశారు. సింపుల్‌గా చెప్పాలంటే పార్టీలో చేరిన నుంచి వేధింపులు భరిస్తున్నారని, ఇక తట్టుకోలేకపోతున్నారని తెలిపారు. పొమ్మనకుండా పొగపెట్టడమంటే ఇదేనేమో అంటూ ఆవేదనను వ్యక్తం చేశారు సదరు ఎమ్మెల్యే. పార్టీకి తన సేవలు అవసరం లేదు.. వెళ్లిపో అని చెబితే బయటకు వెళ్లేందుకు రెడీ ఉన్నానంటూ హింట్ ఇచ్చేశారు. ఆయన వ్యాఖ్యలపై పార్టీలో దుమారం మొదలైంది. రేపో మాపో కొందరు అసంతృప్తులు నోరు విప్పే అవకాశముందని అంటున్నారు.

ఎవరీ రాజాసింగ్?

గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్. 2014లో తొలిసారి అక్కడి నుంచి పోటీ చేసి విజయం సాధించారాయన. 2018 బీఆర్ఎస్ వేవ్‌లోనూ గెలిచారు. 2014, 2018, 2023లో అక్కడి నుంచి గెలుస్తూ వస్తున్నారు. ఒక్కమాటలో చెప్పాలంటే రాజాసింగ్ అంటే గోషామహల్ అనే విధంగా తన స్థానాన్ని అక్కడ పదిలం చేసుకున్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు సంచలన వ్యాఖ్యలు చేశారాయన. ఆ తర్వాత ఆయనపై పార్టీ వేటు వేసింది. ఎన్నికలకు ముందు ఆయనపై నిషేధం పార్టీ ఎత్తివేసిన విషయం తెల్సిందే.

# లాలూ బావమరిది సంచలన ఆరోపణ..



బీహార్:లాలూ ప్రసాద్ యాదవ్‌పై ఆయన బావమరిది, మాజీ రాజ్యసభ ఎంపీ సుభాష్ యాదవ్ గురువారం రోజు సంచలన ఆరోపణలు చేశారు. ఆర్జేడీ చీఫ్ లాలూ ప్రసాద్ యాదవ్ బీహార్‌ని పాలిస్తున్న సమయంలో కిడ్నాప్‌లకు పాల్పడే ముఠాలతో సంబంధాలు కలిగి ఉన్నారని ఆరోపించారు.లాలూ భార్య రబ్రీదేవికి సుభాష్ యాదవ్ సొంత తమ్ముడు.''కిడ్నాప్‌ల వెనుక నా హస్తం ఉందని వారు ఆరోపిస్తున్నారు. ప్రజలను అపహరించి విడుదల చేయాలని ఆదేశించేది వారే" అని సుభాష్ యాదవ్ ఆరోపించారు. నాకు వ్యతిరేకంగా ఏదైనా ఆధారాలు ఉంటే, దాణా కుంభకోణంలో ప్రమేయం ఉన్న లాలూ ప్రసాద్ యాదవ్ లాగే నేను కూడా జైలుకు వెళ్లే వాడినని చెప్పారు. అయితే, ఈ వ్యాఖ్యలపై రబ్రీదేవీ మరో సోదరుడు సాధు యాదవ్ మాట్లాడుతూ.. సుభాష్ అర్థ లేని మాటలు మాట్లాడుతున్నాడని, అలా మాట్లాడటానికి అతడికి వేరే పార్టీల నుంచి సాయం అందినట్లు తెలుస్తోందని ఆరోపించాడు.''సుభాష్ అన్ని రకాల సందేహాస్పద కార్యకలాపాల్లో పాల్గొనేవాడు. కిడ్నాపర్లతో అతనికి సంబంధాలు ఉన్నాయని నేను అనుమానిస్తున్నాను." అని చెప్పాడు.సాధు-సుభాష్ యాదవ్‌లపై తరుచుగా ఎన్డీయే కూటమి విమర్శలు గుప్పిస్తుంది. వీరిద్దరు లాలూ కుమార్తె మీసా భారతి వివాహానికి పాట్నాలోని కార్ షోరూం నుంచి వాహనాలను దోచుకెళ్లినట్లు ఆరోపణలు ఉన్నాయి. 1999లో వాహనాలు దోచుకెళ్లినట్లు సుభాష్ యాదవ్ అంగీకరించారు. లాలూ సూచన మేరకే దోపిడీ చేశామని చెప్పాడు. "నిజానికి, లాలూ ప్రవర్తించకుండా నిరోధించడానికి ప్రయత్నించింది నేనే. కానీ ఆ రోజుల్లో, అతను అధికారంలో మత్తులో ఉన్నాడు మరియు ఎవరి మాట వినలేదు" అని ఆరోపించాడు.తన మేనల్లుడు తేజస్వీ యాదవ్ గురించి మాట్లాడుతూ ఆయన సీజనల్ రాజకీయ నాయకుడని అన్నారు. ఈ ఎడాది జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఘన విజయం సాధిస్తుందని, 243 సీట్లలో 200కంటే ఎక్కవ సీట్లు వస్తాయని జోస్యం చెప్పారు. ఈ వ్యాఖ్యలపై ఆర్జేడీ ప్రతినిధి శక్తి యాదవ్ స్పందిస్తూ.. మా పార్టీ అధ్యక్షుడిపై కావాలనే విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. ఢిల్లీలో బీజేపీ సాధించిన విజయం, బీహార్‌పై ఎలాంటి ప్రభావం చూపించదని అన్నారు.

# 'పరస్పర సుంకాలను' ప్రకటించిన ట్రంప్.. "అగ్రస్థానంలో భారత్"..



వాషింగ్టన్, అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ బాధ్యతలు స్వీకరించినప్పటికీ నుంచి "సుంకాల" పేరుతో అనేక దేశాలను బెదిరిస్తున్నారు. ఇప్పటికే కెనడా, మెక్సికో, చైనా దేశాల ఉత్పత్తులపై సుంకాలు విధించారు.ఇదిలా ఉంటే, భారత్‌పై కూడా పలు సందర్భాల్లో ట్రంప్ తన అసహనాన్ని వ్యక్తం చేశారు. భారత్, అమెరికా ఉత్పత్తులపై భారీగా సుంకాలను విధిస్తోందని చెప్పారు. ఈ నేపథ్యంలోనే ప్రధాని నరేంద్రమోడీ అమెరికా పర్యటన కీలకంగా మారింది.మరోవైపు, మోడీతో భేటీకి ముందు "పరస్పర సుంకాలు" విధిస్తున్నట్లు ట్రంప్ ప్రకటించారు. సుంకాల విషయానికి వస్తే భారత్ అగ్రస్థానంలో ఉందనే దానిపై డొనాల్డ్ ట్రంప్ మాట్లాడారు. పరస్పర సుంకాలను ప్రకటించిన తర్వాత ఓవల్ కార్యాలయంలో విలేకరులతో ట్రంప్ మాట్లాడుతూ.. " మిత్రదేశాలు తరుచుగా శత్రువుల కంటే దారుణంగా ఉంటాయి" అని అన్నారు. భారతదేశం చాలా ఎక్కువ సుంకాలను విధిస్తోందని, అందుకే హార్లే డేవిడ్‌సన్ బైకుల్ని భారత్‌లో అమ్మలేకపోయామని గుర్తు చేసుకున్నారు.వైట్ హౌజ్ వేదికగా ఇరు దేశాధినేతల మధ్య చర్చలు జరిగాయి. ఆ తర్వాత జాయింట్ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో ట్రంప్ మోడీ ముందే సుంకాలపై తన అసహనం వ్యక్తం చేశారు. అధికా టారిఫ్‌లు వాణిజ్యానికి అడ్డంకిగా మారాయని, దీంతో ఇండియాలో వస్తువుల అమ్మకం కష్టంగా మారిందని ట్రంప్ అన్నారు. ప్రపంచంలో ఎక్కువ సుంకాలు విధించే దేశం భారత్ అని అన్నారు. అందుకే మేము కూడా ఇదే పద్ధతిని పాటిస్తామని, ఇండియా ఎంత ఛార్జ్ చేస్తుందో, మేము అంతే ఛార్జ్ చేస్తామని ట్రంప్ అన్నారు.

# జగన్ కేజ్రీవాల్ మాజీలు.. ఐపాక్ రిషి టీంతో అంతేనా ?



అమరావతి,ఐప్యాక్ ని నమ్ముకుంటే పొలిటికల్ గా పవర్ కి ప్యాకప్ చెప్పేయడమేనా అన్న చర్చ సాగుతోంది. ఐప్యాక్ అన్నది ప్రశాంత్ కిశోర్ నాయకత్వంలో ఉన్నపుడు బ్రహ్మాండంగా నడచింది. ఎపుడైతే రిషీ టీం చేతుల్లోకి వెళ్ళిందో అధికారంలో ఉన్న వారు మాజీలు అవుతున్నారు. దానిని అచ్చమైన ఉదాహరణగా నిన్న జగన్ నేడు అరవింద్ కేజ్రీవాల్ కనిపిస్తారు. 2024 ఎన్నికల్లో జగన్ పార్టీ వైసీపీని నామరూపాలు లేకుండా చేసింది ఐప్యాక్ రిషీ టీం ఔట్ డేటెడ్ వ్యూహాలే అని అంతా విమర్శించారు.వారిని నమ్మి నిండా వైసీపీ మునిగింది. గ్రౌండ్ లెవెల్ రియాలిటీస్ పట్టవు. క్యాడర్ అసలు అవసరం లేదు, లీడర్స్ ని అంతకంటే పట్టించుకోరు. సంక్షేమ పథకాలు అమలు చేశాం ఇవే గెలిపిస్తాయని అంతపురంలో కూర్చుని వ్యూహ రచన చేశారు. దాంతో పార్టీగా వైసీపీ ఎంత దెబ్బ తిందో అంతా చూశారు.ఇదే ఐప్యాక్ టీం 2019లో జగన్ ని పార్టీని సవ్య దిశగా నడిపించింది. దానికి కారణం ఆనాడు ప్రశాంత్ కిశోర్ ఉన్నారు. ఆయన క్యాడర్ ని బూస్టప్ చేస్తూ ప్రోగ్రామ్స్ డిజైన్ చేశారు. పార్టీని పటిష్టం చేసేలా నిర్ణయాలు తీసుకున్నారు. అంతే కాదు ప్రచార్మలో కొత్త పుంతలు తొక్కించారు. వినూత్నమైన ఆలోచనలతో వైసీపీని ముందుకు నడిపించారు.ఆ తరువాత ఐప్యాక్ కాస్తా రిషి టీం చేతిలోకి వెళ్ళింది, వైసీపీ అధికారం పోగొట్టుకోవడమే కాకుండా పాతాళానికి పోయింది. కట్ చేస్తే అదే ఢిల్లీ ఎన్నికల్లోనూ జరిగింది. 2020లో కేజ్రీవాల్ రెండోసారి సునాయాసంగా అధికారంలోకి వచ్చారు. మొత్తం 70 అసెంబ్లీ సీట్లకు గానూ ఆయన 62 సీట్లు గెలుచుకున్నారు. దాని వెనక పీకే సారధ్యంలోని ఐప్యాక్ టీం ఉంది.కానీ 2024 ఎన్నికల్లో సారధ్యం చేసింది రిషీ టీం. దాంతో ఆప్ కి చావు దెబ్బ తగిలింది. ఏపీలో ఏమి చేశారో అదే స్ట్రాటజీస్ ని వాడారు. ఉచితాల మీద ప్రచారం చేసారు. పైగా గ్రాస్ రూట్ లెవెల్ ని టచ్ చేయలేకపోయారు. బీజేపీ దూకుడుగా దూసుకొస్తూ కేజ్రీవాల్ అని అవినీతిపరుడు అని ఆరోపిస్తున్న వేళ దానిని అధిగమిస్తూ జనాలను తమ వైపు తిప్పుకునేలా వ్యూహాలను రచించడంలో రిషి టీం వైఫల్యాలు కనిపించాయని అంటున్నారు.ఒక వైపు కేజ్రీవాల్ ని అవినీతిపరుడు అంటూ బలంగా బీజేపీ జనంలోకి వెళ్ళి ఎస్టాబ్లిష్ చేయగలిగింది. అదే సమయంలో వాటిని తిప్పికొట్టడంతో పాటు బీజేపీ పాలనలో లోపాలను ఎండగట్టాల్సిన ఆప్ వ్యూహాలు తిరగబడ్డాయి. సెల్ఫ్ డిఫెన్స్ ని కూడా చేసుకోలేక చతికిలపడ్డారు. దాంతోనే ఆప్ ఓటమిని మూటకట్టుకుంది అంటున్నారు.ఇక రిషీ టీం ఫెయిల్యూర్ రికార్డులను ఇపుడు అంతా చర్చించుకుంటున్నారు. గోవా ఎన్నికల్లో తృణమూల్ కాంగ్రెస్ కి ఎన్నికల వ్యూహాలను రచించడానికి ఒప్పందం కుదుర్చుకున్న ఈ టీం అక్కడ ఆ పార్టీని కనీసంగా నిలబెట్టలేకపోయింది. హర్యానా ఎన్నికల్లో ఆప్ ని సోది లోకి రాకుండా చేయగలిగింది అని అంటున్నారు.మరి ఇలాంటి ట్రాక్ రికార్డు ఉన్న రిషీ టీం సక్సెస్ ని అందిస్తుందా అన్నది చర్చగా ఉంది. వ్యూహాలు ఎప్పటికపుడు మార్చాలి. ప్రజల నాడి పట్టుకోవాలి. నేల విడిచి సాము చేయకూడదు, కానీ వైసీపీని ఆకాశంలో పెట్టి ఎన్నికలను నడిపించాలని చూసింది ఈ టీం అని విమర్శిస్తారు. ఇక రిషీ టీం ని వైసీపీ కంటిన్యూ చేస్తుంది అన్న వార్తలు వస్తున్న నేపథ్యంలో ఆప్ ఫలితాల తరువాత అయినా పునరాలోచించుకోవాలని అంటున్నారు. లేకపోతే ఏమైనా జరగవచ్చు అంటున్నారు.ఏ రకమైన వ్యూహాలు ఎందుకు జనాలలో క్యాడర్ తో కనెక్ట్ అవుతూ పార్టీని పునర్ నిర్మించుకుంటే కనుక కచ్చితంగా వైసీపీకి మంచి రోజులు వచ్చినట్లే అంటున్నారు. మరి వైసీపీ హైకమాండ్ ఐప్యాక్ సేవలను కొనసాగిస్తుందా లేదా అన్నది ఒక ఆసక్తికరమైన చర్చగానే పార్టీలో సాగుతోంది. చూడాలి మరి ఏమి జరుగుతుందో.

## టైర్లు పేలి బోల్తాపడటంతో ఇద్దరు దుర్మరణం

ముదిగొండ, ఫిబ్రవరి 14: ఖమ్మం జిల్లాలోని ముదిగొండలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతిచెందారు. శుక్రవారం ఉదయం ముదిగొండ సమీపంలో ఖమ్మం-కోదాడ జాతీయరహదారిపై గ్రానైట్ లోడ్‌తో వెళ్తున్న డీసీఎం టైర్లు పేలిపోయాయి. దీంతో అదుపుతప్పిన వాహనం బోల్తాపడింది. ఈ క్రమంలో అందులో ఉన్నవారు రోడ్డుపై చల్లాచెదురుగా పడిపోయారు. వారిపై గ్రానైట్ బండలు పడటంతో ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందారు. మరో ఎనిమిది మంది గాయపడ్డారు.సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. క్షతగాత్రులను ఖమ్మం జిల్లా దవాఖానకు తరలించారు. వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉందని చెప్పారు. కాగా, ప్రమాదం జరిగినప్పుడు అక్కడే ఉన్నవారు ఫొటోలు తీసుకుంటూ ఉండిపోయారని, వెంటనే స్పందించి ఉంటే మృతుల్లో ఒకరు బతికేవారని ప్రత్యక్ష సాక్షులు వెల్లడించారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# బీజేపీ టార్గెట్..బీఆర్ఎస్ ఉక్కిరి బిక్కిరి...



హైదరాబాద్,తెలంగాణలో పట్టు సాధించేందుకు బీజేపీ కొత్త ఎత్తులు వేస్తోందా? బీఆర్ఎస్ టార్గెట్ గా ఇప్పటి నుంచి అడుగులు వేస్తోందా? సమయం, సందర్భం వచ్చిన బీఆర్ఎస్ పార్టీపై మాటల దాడిని పెంచిందా? తెలంగాణ అప్పుల కుప్పగా మారిందని ఆర్థికమంత్రి నిర్మల సీతారామన్ ఎందుకన్నారు? రేవంత్ సర్కార్ ఏడాదిగా ఇదే విషయాన్ని చెబుతోందా? ఇప్పుడు లెక్కలతో సైతం బయటపెట్టడంతో ఆ పార్టీ నేతలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నట్లు కనిపిస్తోంది.రాష్ట్రాన్ని పదేళ్లు బీఆర్ఎస్ సర్కార్ అప్పుల కుప్పగా మార్చిందని రేవంత్ సర్కార్ పదేపదే చెబుతోంది. అవన్నీ రాజకీయ విమర్శలుగా కారు నేతలు చెప్పడం మొదలుపెట్టారు. రాష్ట్రం ఏర్పడినప్పుడు మిగులుగా ఉండేది తెలంగాణ. గడిచిన పదేళ్లలో ఖజానాను ఖాళీ చేసింది కేసీఆర్ సర్కార్. ఈ విషయాన్ని అధికార పార్టీ నేతలు పదే పదే చెబుతున్నారు.వారు చేసిన అప్పులకు ప్రతీ నెలా వడ్డీ వేల కోట్ల రూపాయలు వడ్డీ రూపంలో చెల్లిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు.బీఆర్ఎస్ ప్రభుత్వంలో అనేక ప్రాజెక్టులు కట్టామని, దానివల్లే తెలంగాణలో రైస్ అధికంగా పడుతోందంటూ కారు పార్టీ నేతలు మీడియా ముందు ఒకటే రీసౌండ్. బీఆర్ఎస్ అధికారం పోయిన తర్వాత ప్రాజెక్టు కుంగడం, వేల కోట్ల రూపాయలతో నిర్మించిన సచివాలయం పెచ్చులు ఊడడం మొదలైంది. దీంతో ఏం జరిగిందని తెలుసుకునేందుకు తెలంగాణ ప్రజలు ప్రయత్నం చేస్తున్నారు.

# ఆలయ ఉత్సవంలో ఏనుగుల బీభత్సం.. ముగ్గురి మృతి



కేరళ: కోజికోడ్‌లోని కోయిలాండిలో జరిగిన ఆలయ ఉత్సవాల్లో అపశృతి చోటుచేసుకుంది.మణికులంగర ఆలయంలో ఉత్సవం జరుగుతుండగా భక్తులు బాణాసంచా పేల్చారు. ఉత్సవాల కోసం ఆలయానికి రెండు ఏనుగులను తెచ్చారు. అయితే గురువారం రాత్రి ఉత్సవాలు జరుగుతున్న సమయంలో టెంపుల్ ఆవరణలో క్రాకర్స్ పేల్చడంతో పీతాంబరన్ , గోకుల్ అనే రెండు ఏనుగులు భయంతో పరుగులుపెట్టాయి.టపాసుల శబ్ధాలకు ఉత్సవాల కోసం తెచ్చిన ఏనుగులు భయపడిపోయి జనంపైకి కదిలాయి. ఈ తొక్కిసలాటలో ముగ్గురు భక్తులు మరణించారు. మరో 30 మందికిపైగా గాయపడ్డారు. వీరిలో నలుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. క్షతగాత్రులను కోజికోడ్ మెడికల్ కాలేజీ ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం అందిస్తున్నారు.

## సంపాదకీయం

శనివారం 15-02-2025

# ఖోఖో... ఒలింపిక్స్‌లోకి ఎన్నటికో?

ప్రాచీన క్రీడల్లో ఒకటైన ఖోఖో గురించి తెలియనివారు మన దేశంలో తక్కువే. గ్రామాల్లో తరతరాలుగా ఆడుతున్న ఈ ఆటకు అంతర్జాతీయ స్థాయిలో పెద్దగా గుర్తింపు రాలేదు. ఇటీవలే ఖోఖోలో తొలిసారి ప్రపంచకప్పు పోటీలు జరిగాయి. మరి ఈ క్రీడ ఒలింపిక్స్ స్థాయికి చేరేదెప్పుడు? అందుకు అవకాశాలు ఏమున్నాయి?%ప్రాచీన క్రీడల్లో ఒకటైన ఖోఖో గురించి తెలియనివారు మన దేశంలో తక్కువే. గ్రామాల్లో తరతరాలుగా ఆడుతున్న ఈ ఆటకు అంతర్జాతీయ స్థాయిలో పెద్దగా గుర్తింపు రాలేదు. ఇటీవలే ఖోఖోలో తొలిసారి ప్రపంచకప్పు పోటీలు జరిగాయి. మరి ఈ క్రీడ ఒలింపిక్స్ స్థాయికి చేరేదెప్పుడు? అందుకు అవకాశాలు ఏమున్నాయి?ఒలింపిక్స్‌కు ఖోఖో పరిచయమున్నదే. 1936 బెర్లిన్ క్రీడల్లో కబడ్డీ, మల్లకంబ్‌తో పాటు ఖోఖోనూ 'ప్రదర్శన క్రీడ'గా ఆడించారు. కానీ, ఆ తరవాతి ఒలింపిక్స్‌లో దానికి కనీసం ప్రదర్శన క్రీడగానైనా అవకాశం దక్కలేదు. భారత్‌లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, యూపీ, మహారాష్ట్ర, ఒడిశాలలో ఖోఖోను ఎక్కువగా ఆడతారు. మిగతా రాష్ట్రాల్లోనూ ఆదరణ ఉన్నా, సరైన వసతుల్లేక ఈ ఆట చాలా కాలం వెనకబడిపోయింది. ఇటీవల కాస్త ప్రోత్సాహం దొరకడంతో మళ్లీ పుంజుకుంది. దాంతో ప్రపంచకప్ నిర్వహించే అవకాశం మన దేశానికి దక్కింది. 2036 ఒలింపిక్స్‌కు భారత్ ఆతిథ్యం ఇచ్చే అవకాశం వస్తే, మనం కొన్ని క్రీడలను ప్రతిపాదించే అవకాశం ఉంటుంది. టీ20 క్రికెట్, కబడ్డీ, చెస్, స్క్వాష్, ఖోఖో ఈ జాబితాలో ఉన్నాయి. రోజురోజుకు పెరుగుతున్న ఆదరణ దృష్ట్యా ఆసియా క్రీడల్లో ఖోఖోను చేర్చాలంటూ కేంద్ర క్రీడా శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ ఒలింపిక్ కౌన్సిల్ ఆఫ్ ఆసియాకు లేఖ రాశారు. ఈ పరిణామాలన్నింటినీ గమనిస్తే, 2036 ఒలింపిక్స్‌లో ఖోఖోను చేర్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.

విదేశాల్లోనూ ఆదరణ

సుదీర్ఘకాలం గ్రామాలకే పరిమితమైన ఖోఖో ఆట తీరు ఇప్పుడు మారుతోంది. ఒకప్పుడు మట్టిలోనే ఈ గేమ్‌ను ఆడేవారు. 2012 నుంచి మ్యాట్‌లపై ఆడుతున్నారు. ఇప్పుడు ఇండోర్ స్టేడియాల్లోనూ మ్యాచ్‌లు నిర్వహిస్తున్నారు. 2020లో కేవలం ఆరు దేశాల్లోనే ఈ క్రీడను ఆడేవారు. అయిదేళ్ల కాలంలో ఇలాంటి దేశాల సంఖ్య ఏకంగా 55కు పెరిగింది. ఆసియాతో పాటు ఐరోపా, ఆఫ్రికా దేశాలు దీనిపై ఆసక్తి ప్రదర్శిస్తున్నాయి. ఫుట్‌బాల్‌కు ప్రసిద్ధమైన బ్రెజిల్, ఘనాలోన్సూ విస్తరించింది ఖోఖో. వసతుల అవసరం పెద్దగా లేకపోవడం, వేగవంతమైన గేమ్ కావడంతో ఎక్కువమంది ఆకర్షితులు అవుతున్నారు. అథ్లెటిక్స్, హ్యాండ్‌బాల్ వంటి క్రీడల నుంచి ఖోఖోకు మళుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో స్థిరపడిన భారతీయులే ఈ ఆటను అక్కడి వాళ్లకు పరిచయం చేశారు. ప్రస్తుతం దక్షిణాఫ్రికాలో 1300 పాఠశాలల్లో ఖోఖోను భాగం చేశారు. భారత్ నుంచే అక్కడికి కోచ్‌లు వెళ్లి శిక్షణ ఇస్తున్నారు. ఇప్పటికే ఎనిమిది మంది క్వాలిఫైడ్ కోచ్‌లను ఖోఖో సంఘం పంపింది. 2020లో భారత ఖోఖో సంఘం దిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో శిక్షణ శిబిరాన్ని నిర్వహించింది. ఘనా, కొరియా, ఇంగ్లాండ్, ఇరాన్, మలేసియా, ఉగాండా తదితర దేశాల నుంచి 65 మంది కోచ్‌లు ఈ శిబిరంలో పాల్గొన్నారు. కొంతకాలంగా ఖోఖోకు మంచి ఆదరణ వస్తుండటంతో 2022లో 'అల్టిమేట్ ఖోఖో' పేరిట ఓ లీగ్ మొదలైంది. తరవాత గువాహటిలో ఆసియా ఛాంపియన్‌షిప్ జరిగింది. గతంలో ఖోఖో క్రీడాకారులకు ఉపాధి అవకాశాలు ఉండేవి కావు. ఇప్పుడు విద్య, ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయి. ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా లాంటి సంస్థలు వారికి ఉపకార వేతనాలు అందిస్తున్నాయి. పురుషులతో పాటు మహిళల ఖోఖో కూడా వేగంగా వృద్ధి చెందుతోంది. వారి కోసం ఏటా 15 టోర్నీలు నిర్వహిస్తున్నారు.

ఆటకు ఓటేయాలంటే...

ఏదైనా క్రీడను ఒలింపిక్స్‌లో చేర్చాలంటే, దానికి తగిన ప్రాచుర్యం ఉండటంతో పాటు కనీసం 75 దేశాల్లో ఆడుతుండాలి. ఇటీవల పెరిగిన ఆదరణ దృష్ట్యా రాబోయే రోజుల్లో ఖోఖో ఆడే దేశాల సంఖ్య 90కి చేరుకునే అవకాశాలున్నాయి. గ్రామీణ క్రీడ అయిన కబడ్డీకి భారత్‌లో కొంతకాలంగా ఆదరణ పెరుగుతోంది. అదే విధంగా ఖోఖోనూ ప్రోత్సహించాల్సిన అవసరముంది. ఆ దిశగా మరిన్ని శిబిరాలు నిర్వహించడంతో పాటు అవసరమైన సౌకర్యాలు కల్పించాలి. పాఠశాలల్లో ఈ ఆటను భాగం చేయాలి. అప్పుడే ఖోఖో మరింత ఎక్కువమందికి చేరువవుతుంది. స్పాన్సర్లూ పెరుగుతారు. భారత్ చొరవ తీసుకుని ప్రపంచ దేశాల్లో ఈ ఆటను మరింత విస్తరించేందుకు కృషి చేస్తే- ఒలింపిక్స్‌లో ఖోఖో చేరికకు తప్పకుండా మార్గం సుగమమవుతుంది.

# ఇప్పటికీ ప్రతిపక్షం తడబడుతూనే ఉంది



న్యూఢిల్లీ,అధికార పార్టీ కి సంస్థాగత మార్పులతో వచ్చే ప్రయోజనాలతో పాటు, రాజకీయ కథన స్వరూపాన్ని నిరంతరం నిర్ణయించే సామర్థ్యంలోనే దాని బలం ఉంది.అధికార భారతీయ జనతా పార్టీ సుదీర్ఘకాలంపాటు అధికారంలో ఉండాలనే కృత నిశ్చయంతో ఉంది.రాబోయే 15 సంవత్సరాలు పార్టీ అధికారంలో ఉంటుందని హెూంమంత్రి అమిత్ షా ఇటీవల పేర్కొన్నారు. అంతకుముందు, 2015లో రాబోయే 30 సంవత్సరాల కాలం బిజెపి యుగం అవుతుందని ఆయన అన్నారు.గుజరాత్ లో రెండు దశాబ్దాలకు మించి పార్టీ అధికారంలో ఉంది. బిజెపి 10 సంవత్సరాలకు పైగా భారతదేశాన్ని పాలించింది. మరో ఐదు సంవత్సరాలపాటు అధికారంలో ఉండేందుకు జూన్ 2024లో వరుసగా మూడవసారి గెలిచింది.

అధికారంలో కొనసాగుతామని బిజెపి అంత ఖచ్చితంగా ఎలా చెప్పగలుగుతుంది?

ఎక్కువ కాలం అధికారాన్ని నిలుపుకునే లక్ష్యంతో బిజెపి సంస్థాగత మార్పులు చేసింది. అక్రమాలను వ్యవస్థీకృతం చేశారని, అందుకే ఈ పోరాటం ఒక పార్టీకి వ్యతిరేకంగా కాకుండా భారత రాజ్య "యావత్ యంత్రాంగానికి" వ్యతిరేకంగా సాగుతుందని ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ పేర్కొన్నారు. పత్రికా స్వేచ్ఛ, స్వతంత్ర న్యాయవ్యవస్థ, నిష్పాక్షికమైన, తటస్థమైన పారదర్శక ఎన్నికల కమిషన్ లేకుండా ఎన్నికలు న్యాయంగా జరగవని ఆయన అన్నారు. అయితే, బిజెపి నిరంతరం సాధించే ఎన్నికల విజయాలను అక్రమాలు మాత్రమే వివరించలేవు. ఓటర్లను ఆకర్షించడానికి సంక్లిష్టమైన వ్యూహాలను, రాజకీయ కథనాలను బిజెపి ఉపయోగిస్తుంది.

ప్రతిపక్షాలు బిజెపి రాజకీయ వ్యూహాన్ని అర్థం చేసుకోవాలి.

బిజెపి తన సైద్ధాంతిక మాతృ సంస్థ అయిన రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్(ఆర్ఎస్ఎస్) మద్దతుతో ఒక దీర్ఘకాలిక ప్రణాళిక ప్రకారం పనిచేస్తున్నట్లు కనిపిస్తోంది.

జమ్మూ కాశ్మీర్‌లో జరిగినట్టుగా అధికారంలోవున్న పార్టీ పార్లమెంటరీ నియోజకవర్గాల హద్దులు నిర్ణయించే ప్రక్రియను(డీలిమిటేషన్) తనకు అనుకూలంగా మలుచుకోవడం(గెర్రీమాండరింగ్) దీనికి సూచిక. అనేక రాష్ట్రాలలో అధికారాన్ని చేజిక్కించుకోవడానికి అది రాజకీయ పార్టీలను చీల్చి ప్రభుత్వాలను ఏర్పాటు చేయడం. తనకు అనుకూలంగా పనిచేసే ఎన్నికల కమిషనర్లను నియమించుకోవడానికి వారి నిమామక ప్రక్రియనే మార్చటం వంటి చర్యలు దాని వ్యూహంలో భాగంగా ఉన్నాయి.ప్రతిపక్షానికి దీర్ఘకాలిక వ్యూహం అంటూ ఏమీ లేదు. అది పూర్తిగా ప్రతిచర్యాత్మకమైనదిగా(రియాక్టివ్) ఉంది. ఇది రాజకీయంగా కూడా అంత చురుగ్గా లేదు.ప్రతిపక్షం తరచుగా బిజెపి కథనానికి ప్రతి-కథనాన్ని అందించడానికి ఇబ్బంది పడుతుంది. బిజెపి ప్రతిపక్ష సంభావ్య ప్రతిచర్యను పరిగణనలోకి తీసుకోవటమే కాకుండా, ఆ ప్రతి-కథనాన్ని కూడా తన ప్రయోజనం కోసం ఆయుధంగా మలుచుకుంటుంది. బిజెపి చర్యలను ప్రతిపక్షం ఏమాత్రం ఊహించలేకపోతోంది.బిజెపిని ఎదుర్కోవడంలో ప్రతిపక్షానికి అత్యంత ముఖ్యమైన సవాలుగా ఇది ఇప్పటివరకు నిలిచింది.గత 10 సంవత్సరాలకుపైగా కేంద్రంలో కొనసాగుతున్న బిజెపి పాలనకు చెందిన మెజారిటీవాద(మెజారిటేరియన్) ఎజెండాకు ప్రత్యామ్నాయ దృక్పథాన్ని ప్రతిపక్షం అందించలేకపోయింది.ప్రతిపక్ష పార్టీలు ప్రతి బిజెపి నినాదాన్ని, ప్రచారాన్ని స్వతంత్రంగా విమర్శిస్తుంటాయి. అయితే ఈ విమర్శలన్ని కలిసి ఒక ప్రత్యామ్నాయ సామాజిక దృక్పథానికి సమానం కాజాలవు. రాజ్యాంగ పరిరక్షణ కోసం, కుల గణన కోసం చేస్తున్న ప్రచారం ద్వారా ఒక ప్రత్యామ్నాయ దృక్పథాన్ని అందించేందుకు కాంగ్రెస్ చేరువ అయింది. అయితే ప్రతి రాష్ట్రంలో వైవిధ్యాలకు కారణమయ్యే సూక్ష్మ-గతిశీలతలలో పొరలు పొరలుగా పాతుకుపోయిన బిజెపి సామాజిక దృక్పథాన్ని ఎదుర్కోవడంలో కాంగ్రెస్ పార్టీ ప్రభావవంతంగా లేదు .ఉదాహరణకు, 2024 సార్వత్రిక ఎన్నికల సమయంలో రాహుల్ గాంధీ నాయకత్వంలోని ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్ని పరిరక్షించటం, ఉద్యోగాలలో రిజర్వేషన్లను కాపాడటం వంటి విషయాలచుట్టూ ఒక ప్రచారాన్ని ప్రారంభించగలిగింది. అది కొంత లాభాన్ని తెచ్చిపెట్టింది.అయితే, బిజెపి ఇటువంటి ప్రతి-కథనాలకు అప్రమత్తమౌతూ తన వ్యూహాలను సవరించుకుంటుంది. రాజ్యాంగాన్ని పరిరక్షించడం అనే కథనాన్ని స్వంతం చేసుకోవటానికి అది వేగంగా కదిలింది. అదేవిధంగా, పెరుగుతున్న యువత నిరుద్యోగ సమస్యకు తాత్కాలిక పరిష్కారంగా ఇంటర్న్ షిప్ లను అందించే ఆలోచనను ముందుకు తీసుకువచ్చింది.చివరికి రాజకీయ చర్చ(పొలిటికల్ డిస్ కోర్స్ )కు సంబంధించిన షరతులను బిజెపి నిర్ణయిస్తుంటే ప్రతిపక్షం కేవలం తాత్కాలికంగా ప్రతిస్పందిస్తుంది.ఉదాహరణకు మతపరమైన ధ్రువణత(పోలరైజేషన్)ను ఉత్పన్నం చేయడానికి బిజెపి మైనారిటీలను లక్ష్యంగా చేసుకుంటుందనే వాస్తవాన్ని పరిగణనలోకి తీసుకున్నప్పుడు అది అంతటితో ఆగదు. అటువంటి పరిస్థితి నుంచి జనించే రాజకీయ ఎంపికలను, దృశ్యాలను కూడా అది క్రమంలో ఉండేలా చూస్తుంది.తత్ఫలితంగా ఉద్భవించే మతపరమైన మైనారిటీల ప్రతిస్పందనలను బిజెపి అంచనా వేసి, వాటిని తన ఎన్నికల లెక్కల్లో కారకం చేస్తుంది.మైనారిటీ అనుకూల, దళిత అనుకూల పార్టీలు ప్రాతినిధ్యం వహించడానికి, ప్రతిపక్ష లౌకిక పార్టీల నుండి వారిని దూరం చేయడానికి కావలసిన వ్యూహాన్ని బిజెపి అమలుచేస్తుంది. అసదుద్దీన్ ఒవైసీ నేతృత్వంలోని ఆల్ ఇండియా మజ్లిస్-ఎ-ఇత్తెహాదుల్ ముస్లిమీన్(ఏఐఎంఐఎం), ప్రకాష్ అంబేద్కర్ నేతృత్వంలోని వంచిత్ బహుజన్ అఘాడి వంటి పార్టీలు ఎప్పుడూ ప్రతిపక్ష కూటమిలో చేరకుండా పరోక్షంగా బిజెపిని ఎన్నికలలో బలోపేతం చేస్తాయి. అయితే, ఈ పార్టీలు బిజెపి, ప్రతిపక్ష పార్టీలను విమర్శిస్తూనే ఉంటాయి.మరో దళిత పార్టీ అయిన బహుజన్ సమాజ్ పార్టీ కూడా ఇదే వైఖరిని తీసుకుంటుంది. తాము బిజెపి, ప్రతిపక్ష కూటమిలతో సమాన దూరం పాటిస్తున్నట్లు పేర్కొంటుంది.బిజెపి ఈ పరిణామాలను ముందుగానే ఊహించినట్లు కనిపిస్తుంది. అయితే, ప్రతిపక్షం మాత్రం తన రాజకీయ చర్చల పర్యవసానాలను గ్రహించటంలో అంత తెలివిగా వ్యవహరించటం లేదు. నిజానికి ప్రతిపక్ష పార్టీల రాజకీయ చర్చను బిజెపి తరచుగా ఈ పార్టీలు ఊహించని విధంగా ఉపయోగించుకుంటుంది.ఉదాహరణకు హర్యానా రాష్ట్ర ఎన్నికల్లో, రైతుల నిరసనల మీద, నాలుగు సంవత్సరాల కాంట్రాక్టుల కారణంతో కోపంగా ఉన్న సాయుధ దళాలలో అగ్నివీర్లుగా చేరాలని కోరుకునే యువతపైన, మాజీ రెజ్లింగ్ సమాఖ్య అధిపతి లైంగిక వేధింపులకు పాల్పడ్డారని ఆరోపిస్తూ ఆందోళన చెందుతున్న మహిళా రెజ్లర్ల నిరసనలపైన ఆధారపడి కాంగ్రెస్ విజయం సాధించడానికి ప్రయత్నించింది.జాట్లను, జాట్లు కానివారిని కులాల వారీగా విభజించి బిజెపి ఈ నిరసనలను తెలివిగా ఉపయోగించుకుంది. ఈ విభజన స్వభావాన్ని, దాని పర్యవసానాలను రాష్ట్రంలోని ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ అర్థం చేసుకోగలిగేటప్పటికి సమయం మించిపోయింది. అలా కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయింది.అలాగే, మహారాష్ట్రలో బిజెపి మరాఠా వ్యతిరేక భావాన్ని ప్రోత్సహించింది. గుజరాత్ ఎన్నికల్లో గెలవడానికి పటేల్ వ్యతిరేక భావాలను, తరువాత రాజ్‌పుత్ వ్యతిరేక భావాలను ఉపయోగించింది.బిజెపి తన సొంత ప్రత్యర్థులను కూడా ప్రోత్సహించి, ఎన్నికల ప్రయోజనం కోసం తన రాజకీయ ప్రక్రియలో వారిని ఉంచుతుంది. ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) విషయంలో కూడా ఇదే చేసింది. "ఇండియా అగైన్స్ట్ కరప్షన్" ఉద్యమం ద్వారా ఆ పార్టీని సృష్టించడంలో సహాయపడింది. ఆ తరువాత ఆమ్ ఆద్మీ పార్టీని కాంగ్రెస్ కు ప్రధాన ప్రత్యర్థిగా నిలిచేలా చేసి దాని క్షీణతకు కారణమయ్యేలా చేసింది. ఢిల్లీ, పంజాబ్ లలో స్పష్టంగా కనిపిస్తున్నట్లుగా ఆప్ కాంగ్రెస్ బలహీనపడటానికి కారణభూతమైంది. చివరగా, బిజెపి నిరంతరం నినాదాలు, విధానాలు, ప్రచారాల శ్రేణితో ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేయడం ద్వారా ప్రతి-కథనం ఆవిర్భవించటానికి అవకాశం ఇవ్వదు. ఒక కథనం తడబడటం మొదలవగానే, అది మరొకదానికి వెళుతుంది.దీనితో పాటు, పార్లమెంటులో ప్రజల దృష్టిని మార్చే అంశాలను లేవనెత్తటంలో, అంతరాయాలను సృష్టించడంలో అది చూపుతున్న చురుకుదనం వల్ల ప్రతిపక్షం స్థిరమైన విమర్శను అందించలేకపోతుంది.ఫలితంగా, బిజెపి ప్రతిపక్షాల ప్రతిస్పందనను ముందుగానే అడ్డుకుంటుండగా, ప్రతిపక్షం బిజెపి చేసే దానికి మాత్రమే ప్రతిస్పందిస్తుంది. ఆవిధంగా ఓటర్ల మనస్సులను ఆకట్టుకోవడానికి ప్రతిపక్షం కష్టపడుతూనే ఉంది.బిజెపి నాయకులు తాము సుదీర్ఘకాలంపాటు అధికారంలో కొనసాగుతామని చెబుతున్నప్పుడు వారి మనసుల్లో రాజకీయ ప్రవచనం(పొలిటికల్ డిస్ కోర్స్) ఎలా ఉండాలనే విషయానికి సంబంధించిన షరతులను నిర్ణయించే సామర్థ్యం తమ స్వంతం అనే భావన ఉంటుంది.

# ఈ బడ్జెట్ మధ్యతరగతికి మేలు చేసిందా!

న్యూఢిల్లీ,ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన ఎనిమిదవ బడ్జెట్‌లో మధ్యతరగతిని ఉత్సాహపరిచే నిర్ణయాలు ప్రకటించారు. కొత్త ఆదాయపు పన్ను స్లాబ్‌లు, తగ్గిన పన్ను రేట్లు మధ్యతరగతిలో ఆనందాన్ని కలిగించాయి. సుమారు ?1,00,000 కోట్ల ప్రత్యక్ష పన్ను ఆదాయాన్ని త్యాగం చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉండటం ద్వారా మధ్యతరగతి ప్రజల చేతిలో ఎక్కువ డబ్బు మిగిలే అవకాశముంది. ఈసారి మధ్యతరగతి ప్రజల స్పందనపై బడ్జెట్ విజయవంతమవుతుందో లేదో ఆధారపడి ఉంటుంది. అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితులు కూడా ప్రభావితం చేయవచ్చు.ముఖ్యంగా అమెరికా వంటి దేశాల నుండి వచ్చే పన్ను విధాన మార్పుల వల్ల భవిష్యత్తులో ఏమి జరగనుందో ఇప్పుడే చెప్పలేం. అయితే ప్రస్తుతం ఆందోళన కలిగించే అంశం ఏమిటంటే, మధ్యతరగతి ప్రజల చేతిలో ఎక్కువ డబ్బు ఉండటం ఖచ్చితంగా ఎక్కువ ఖర్చులకు దారితీస్తుందా! అన్నది సందేహాస్పదం. సంప్రదాయంగా, భారతీయులు ఆపద సమయం కోసం పొదుపు చేయడం పరంపరాగతంగా వస్తుంది. పెరుగుతున్న ధరలు, తక్కువ వేతనాలు మధ్యతరగతిని మరింత జాగ్రత్తగా డబ్బును పొదుపుగా వినియోగించేలా చేస్తాయి. భారత జనాభాలో సుమారు 570 మిలియన్ల మంది, అంటే 38 శాతం వరకు మధ్యతరగతి వర్గంలోకి వస్తారు. ప్రభుత్వ సబ్సిడీలు, పథకాల ద్వారా పేదలకు అండ అందుతుండగా, మధ్యతరగతి వర్గం ఆదాయ పెరుగుదలలేమి, ద్రవ్యోల్బణం, నిత్యావసరాల ధరల పెరుగుదలతో తీవ్ర ఆర్థిక ఒడిదుడుకులకు లోనవుతోంది. ఈ పరిస్థితిని గుర్తించిన ప్రభుత్వం బడ్జెట్ ద్వారా ఆర్థిక ఊరట ఇవ్వాలనే ప్రయత్నం చేసింది.

స్థానిక ఉత్పత్తులనే ఎంచుకునే ట్రెండ్

అయితే ఈ బడ్జెట్ లక్ష్యం ఏమిటో లోతుగా పరిశీలించాల్సిన అవసరం ఉంది. ప్రధాన ఉద్దేశ్యం వినియోగాన్ని పెంచడం. మధ్యతరగతి ప్రజల చేతిలో ఎక్కువ డబ్బు ఉండటం వల్ల వారు ఎక్కువ ఖర్చు చేస్తారు, ఇది ఉత్పత్తి పెరుగుదలకు దారితీస్తుంది. తద్వారా ప్రైవేటు రంగంలో పెట్టుబడులు పెరుగుతాయి. కొత్త ఉద్యోగాలు వస్తాయి, ఫలితంగా ఆర్థిక వృద్ధి వేగవంతమవుతుంది. భారత్ 2030 నాటికి మధ్యాదాయ ఆర్థిక వ్యవస్థగా మారాలంటే కనీసం 8 శాతం వృద్ధి రేటును సాధించాలి. తక్కువ ఖర్చుతో ఎక్కువ వస్తువులను కొనుగోలు చేయడం, పెద్ద బ్రాండ్‌లకు బదులుగా స్థానిక ఉత్పత్తులను ఎంచుకోవడం వంటివి ట్రెండ్‌గా విస్తరిస్తోంది. నిత్యావసరాలు కుటుంబ ఖర్చులలో సగానికి పైగా ఉంటాయి.



అందువల్ల పప్పులు, కూరగాయలు వంటి వస్తువుల్లోనూ తక్కువ ధర ఉన్న వాటిని ఎంచుకునే అలవాటు పెరుగుతోంది. దీని వల్ల పరోక్షంగా పోషకాహారంపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉంది.

అందరూ ఒకేలా ఖర్చు పెట్టలేరు!

మధ్యతరగతి వర్గం మూడు వేర్వేరు స్థాయిలుగా ఉంటుందనుకోవాలి. ఉన్నత, మధ్య, తక్కువ ఆదాయం గల వర్గాలు. రూ.26 లక్షల నుండి రూ.2.36 కోట్ల వార్షిక ఆదాయం కలిగిన కుటుంబాల మధ్య భారీ వ్యత్యాసాలు ఉన్నాయి. కాబట్టి అందరూ ఒకే విధంగా స్పందించరు. కొంతమంది ఈ అదనపు డబ్బును అప్పులు తీర్చడానికి, మరికొంతమంది పొదుపు చేయడానికి ఉపయోగిస్తారు. కొందరు షేర్ మార్కెట్‌లో షేర్లు కొని మదుపు చేస్తారు. ఉద్యోగ భద్రత లేకపోవడం, ఆర్థిక అనిశ్చితి వంటి కారణాల వల్ల కూడా ఎక్కువ ఖర్చులు చేసే అలవాటును కూడా నిరోధించవచ్చు. బడ్జెట్ 2025లో ఈ అంశాలపై దృష్టి సారించడం గమనార్హం. కొత్త ఆదాయపు పన్ను చట్టం మరిన్ని మార్పులను తీసుకురావచ్చు.

ఖర్చుపై పన్ను విధించడమే మేలు..

చివరగా, ఒక ప్రగతిశీల ఆలోచన ఏమిటంటే, ఆదాయంపై పన్ను వసూలు చేయడం బదులుగా ఖర్చుపైన పన్ను విధించడం ఆదాయం సంపాదించడం కష్టమైన పని, కానీ ఖర్చులను నియంత్రించడం సులభం. ఈ విధానం భవిష్యత్తులో సరైనదిగా మారవచ్చు. మన దేశ పౌరులు కూడా విదేశీ వస్తు వ్యామోహం చంపుకోవాలి, అత్యవసరమైతేనే మన దేశ వస్తువులనే కొనుగోలు చేయాలి.

# ఎన్నాళ్లకెళ్లకు..

అమరావతి,ఆంధ్రప్రదేశ్ గ్రూప్ 2 మెయిన్స్ పరీక్షకు సంబంధించిన కీలక అప్‌డేట్‌ను ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) జారీ చేసింది. త్వరలో నిర్వహించనున్న గ్రూప్ 2 మెయిన్స్ పరీక్షకు సంబంధించిన హాల్‌టికెట్లను గురువారం (ఫిబ్రవరి 13) విడుదల చేసినట్లు ఏపీపీఎస్సీ ప్రకటించింది. అధికారిక వెబ్‌సైట్ నుంచి హాల్ టికెట్లను అభ్యర్థులు ముందుగానే డౌన్‌లోడ్ చేసుకుని అందులోని సూచనలను పాటించాలని పేర్కొంది. గతంలో ఇచ్చిన ప్రకటన మేరకు గ్రూప్ 2 మెయిన్స్ పరీక్ష జనవరి 5వ తేదీన నిర్వహించవల్సి ఉంది. కానీ అప్పట్లో మెగా డీఎస్సీ హడావిడిలో ఈ పరీక్ష నిర్వహణ సాధ్యంకాదని కమిషన్ వాయిదా వేసింది. అయితే నాటకీయ పరిణామాల దృష్ట్యా మెగా డీఎస్సీ ప్రకటన వెలువడకపోగా మరింత ఆలస్యమైంది. ఇందుకోసం వాయిదా వేసిన గ్రూప్ పరీక్ష కూడా చాలా రోజుల వరకు వాయిదా పడింది. మరోవైపు టెన్త్, ఇంటర్ పబ్లిక్ పరీక్షల నేపథ్యంలో పరీక్ష కేంద్రాలన్నీ బిజీగా మారనున్నాయి. అందుకే ఈ పరీక్షలన్నింటికంటే ముందుగానే గ్రూప్ 2 మెయిన్స్ పరీక్షలు నిర్వహించాలని భావించిన కమిషన్.. ఆ మేరకు ఫిబ్రవరి 23వ తేదీన నిర్వహించాలని నిర్ణయించింది. గ్రూప్-2 మెయిన్స్ పరీక్షలు ఫిబ్రవరి 23న మొత్తం 13 జిల్లా కేంద్రాల్లో జరగనున్నాయి. పేపర్ 1 ఉదయం 10 గంటల నుంచి 12.30 గంటల వరకు, పేపర్ 2 పరీక్ష సాయంత్రం 3 గంటల నుంచి 5.30 గంటల వరకు నిర్వహించనుంది. కాగా గత ప్రభుత్వ హాయంలో గతేడాది డిసెంబర్ 7న గ్రూప్ 2 నోటిఫికేషన్‌ను విడుదల చేయగా.. అనంతరం రెండు నెలల వ్యవధిలోనే అంటే ఈ ఏడాది ఫిబ్రవరి 25న ప్రిలిమినరీ పరీక్షను నిర్వహించింది. ఈ పరీక్షకు 4,83,535 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా.. వారిలో 4,04,037 మంది పరీక్షకు హాజరయ్యారు. ఏప్రిల్ 10న గ్రూప్ 2 ప్రిలిమినరీ పరీక్ష ఫలితాలను విడుదల చేసింది. ఇందులో 92, 250 మంది మెయిన్స్‌కు అర్హత సాధించారు. ఇప్పటి వరకూ గ్రూప్ 2 మెయిన్స్ పరీక్ష తేదీని రెండు సార్లు వాయిదా పడింది. ఈ నేపథ్యంలో ఫిబ్రవరి 23వ తేదీన మెయిన్స్ పరీక్ష నిర్వహించనున్నట్లు ఏపీపీఎస్సీ స్పష్టం చేసింది. కాగా మొత్తం 905 పోస్టుల భర్తీకి ఈ నియామక ప్రక్రియ చేపట్టిన సంగతి తెలిసిందే.

# దేశంలోనే రెండో స్థానంలో !

హైదరాబాద్,రాష్ట్రం మళ్లీ రియల్‌రంగంలో పునరుత్తేజం దిశగా ఎదుగొందుతోంది. రియల్‌రంగంలోని ఒక్కో రంగం ఒక్కో తీరుగా వెలుగులీనుతోంది. జిల్లాల్లో కొంతమేర ఆదాయం తగ్గినప్పటికీ మెట్రో నగరం హైదరాబాద్ నగరం రియల్ ఎస్టేట్ రంగంలో ప్రధానంగా ఆఫీస్ స్పేస్‌లో దేశంలోనే గొప్ప నగరంగా మారుతోంది.రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత రియల్ రంగం కాస్త వెనుకబడినట్లు అనిపించింది. సేల్స్ నెమ్మదించాయి. కొత్త లీజింగ్ ట్రాన్సాక్షన్స్ తగ్గిపోయినట్లు పలు కన్సల్టెన్సీలు రిపోర్టులు వెల్లడించాయి. అయితే మళ్లీ ఇప్పుడు ఈ ఆర్థిక సంవత్సరం చివర్లో కార్యాలయ స్థలాలకు డిమాండ్ విపరీతంగా పెరిగింది.ప్రముఖ సంస్థలు తమ వ్యాపార విస్తరణ కోసం హైదరాబాద్ నగరాన్ని కీలక స్థానంగా భావిస్తున్నట్లు తెలిపింది. హైదరాబాద్‌లో ఆఫీస్ స్పేస్ డిమాండ్ పెరిగేందుకు ఇక్కడ ఉన్న మౌలిక సదుపాయాలతో పాటుగా అనుకూలంగా ఉండే వ్యాపార విధానాలు, స్థిర ప్రభుత్వం వంటివి తోడ్పడుతున్నట్లు నివేదిక పేర్కొంది.ఇంకా ఇతర ప్రధాన మెట్రో నగరాలతో పోలిస్తే స్థిరాస్తి ధరలు అందుబాటులో ఉండటం.. నిపుణుల లభ్యత కూడా అనుకూలంగా ఉండటం వంటివి కారణంగా నిలుస్తున్నాయి. ఈ క్రమంలోనే హైదరాబాద్‌పై ఇన్వెస్టర్లు, రియల్ ఎస్టేట్ డెవలపర్లు, ఇతర సంస్థలు కూడా సానుకూలంగా ఉన్నట్లు నివేదిక వెల్లడించింది.సమీప భవిష్యత్ విస్తరణ ప్రణాళికలకు వీలుండేలా చూసుకోవడం సహా ఆధునిక వసతులు, కీలక ప్రాంతాల్లోని గ్రేడ్ ఏ కమర్షియల్ ప్రాజెక్టులకు ఎక్కువ డిమాండ్ ఉందని రిపోర్ట్ తెలిపింది.అంతర్జాతీయ సంస్థల నుంచి డిమాండ్ పెరుగుతుండడం, పెట్టుబడుల గమ్యస్థానంగా మారుతున్న తరుణంలో హైదరాబాద్‌లో ఆఫీస్ స్పేస్ డిమాండ్ అంచనాలకు మించి పెరిగిపోతుందని.. రియల్ ఎస్టేట్ కన్సల్టింగ్ సర్వీసెస్ సంస్థ సీబీఆర్ఈ వెల్లడించింది.ఈ సంస్థ హైదరబాద్ సాఫ్ట్‌వేర్ ఎంటర్ప్రైసెస్ అసోషియేషన్ సంయుక్తంగా విడుల చేసిన నివేదికలో.. దేశీయంగా మిగతా నగరాలతో పోల్చితే ఆఫీస్ స్పేస్ కు హైదరాబాద్ సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా మారిందని ఈ నివేదిక వెల్లడిస్తోంది. రానున్న రోజుల్లో ఈ డిమాండ్ ఇలానే పెరుగుతూ.. 2030 నాటికి 20 కోట్ల చదరపు అడుగులకు చేరుకుంటోందని వెల్లడించింది.ప్రస్తుతం నగరంలో 1.37 కోట్ల చదరపు అడుగుల మేర ఆఫీస్ స్పేస్ వినియోగంలో ఉన్నట్లు తెలిపిన ఈ నివేదిక.. గత పదేళ్లతో పోల్చితే దాదాపు మూడు రెట్ల ఆఫీస్ స్పేస్ హైదరాబాద్ నగరంలో అందుబాటులోకి వచ్చినట్లు తెలిపింది.ప్రస్తుతం దేశంలో ఐటీ సహా ఇతర విభాగాల్లో అనేక సంస్థలున్న బెంగళూరు, దిల్లీ, చెన్నై వంటి నగరాల కంటే హైదరాబాద్ వైపు ఇంటర్నేషనల్ సంస్థలు ఆసక్తి ప్రదర్శిస్తున్నట్లు తెలిపిన సీబీఆర్ఈ నివేదిక.. ప్రధాన నగరాల్లో ఉన్న ఆఫీసు స్థలంలో హైదరాబాద్ వాటా 15శాతంగా ఉన్నట్లు వెల్లడించింది.ఇందులో 18శాతం గ్రీన్ సర్టిఫైడ్ ఆఫీస్ స్టాక్‌గా పేర్కొంది. హైదరాబాద్ నగరంలో 2024లో 1.23 కోట్ల చదరపు అడుగుల ఆఫీస్ స్పేస్ బుకింగ్ అయ్యింది. ఇందులో.. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, క్లౌడ్ కంప్యూటింగ్, డాటా అనలటిక్స్ వంటి రంగాలు ఎక్కువగా ఆఫీస్ స్పేస్ రెంట్‌కు తీసుకున్నట్లు వెల్లడైంది.మొత్తంగా టెక్నాలజీ సంస్థల వాటానే 31శాతంగా ఈ నివేదిక వెల్లడించింది. గతంలో ఐటీ రంగాలకు చెందిన సంస్థల నుంచి 30-35 శాతం డిమాండ్ ఉంటుండేది. కానీ.. ఇప్పుడు ఇతర రంగాల నుంచి సైతం పోటీ ఎక్కువ అవుతుండడం, ఆయా రంగాల సంస్థలు ఎక్కువగా ఆఫీస్ స్పేస్ రెంటుకు తీసుకుంటుండడంతో ఐటీ సంస్థల వాటా తగ్గిపోతున్నట్లు నివేదిక తెలిపింది.మొత్తంగా హైదారాబాద్ నగరంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఫార్మా, బయో టెక్నాలజీ, ఫైనాన్స్ రంగాల సంస్థలు హైదరాబాద్ లో పెట్టుబడులు పెట్టేందుకు, ఇక్కర అద్దెలు తీసుకునేందుకు ఆసక్తి చూపిస్తున్నాయి. గ్లోబల్ కేపబులిటీ సెంటర్లు ఎక్కువగా ఏర్పాటవుతున్నాయి.రెండేళ్ల కాలంలోనే ఈ సంస్థల ఆఫీస్ స్పేస్ వినియోగంలో 12శాతం వృద్ధి రేటు నమోదైంది. గతేడాది ఆఫీస్ స్పేస్ తీసుకున్న మొత్తం సంస్థల్లో బీసీసీల వాటానే 43శాతంగా ఉండడం ఆశ్చర్యపరుస్తోంది. ఈ సంస్థల ఏర్పాటులో బెంగళూరు మొదటి స్థానంలో ఉండగా, హైదరాబాద్ రెండో స్థానంలో ఉన్నట్లు ఈ నివేదిక స్పష్టం చేస్తోంది.జీసీసీల్లో బెంగళూరు మొదటి స్థానంలో ఉండగా, హైదరాబాద్ నగరం రెండో స్థానంలో ఉంది. గత ఏడాదిలో 53 లక్షల చదరపు అడుగుల ఆఫీసు స్థలాన్ని జీసీసీలు అద్దెకు తీసుకున్నాయి.

రానున్న పదేళ్లలో 1.5 రెట్ల మేర పెరుగుదల

రానున్న ఐదేళ్లల్లో హైదరాబాద్ ఆఫీస్ స్పేస్ గిరాకీ 1.5 రెట్లు పెరుగుతుందని ఈ నివేదిక అంచనా వేస్తోంది. ఈ స్థాయిలో ఆఫీస్ స్పేస్ పెరగడానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ప్రధాన కారణమని విశ్లేషించిన నివేదిక.. రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక చొరవతోనే ఇది సాధ్యపడుతోందని ప్రశంసించింది.మౌలిక సదుపాయాల అభివృద్ధిపై నిరంతరం దృష్టి సారించడంతో పాటు, ఆఐ, రోబోటిక్స్, ఎలక్ట్రిక్ వాహనాలు వంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానాలలో పెరుగుతున్న పెట్టుబడులతో హైదరాబాద్ కు ఈ డిమాండ్ ఏర్పాటినట్లు తెలుపుతోంది.అలాగే.. ఇక్కడి బలమైన పర్యావరణ వ్యవస్థ, నైపుణ్యం కలిగిన యువత లభిస్తుండడంతో గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్స్ ఏర్పాటు సాధ్యమవుతోందని తెలిపింది.

## రాష్ట్రంలో కక్షపూరిత రాజకీయాలు

అమరావతి, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కక్షపూరిత రాజకీయాలు చేస్తుందని, ఎప్పుడు అక్రమ కేసులు పెడదామా అని ఎదురుచూస్తుందని మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ విమర్శించారు. వైఎస్సార్‌సీపీ నేత వల్లభనేని వంశీపై మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ స్పందించారు. ఈ సందర్భంగా గురువారం ఆయన విశాఖలో మీడియాతో మాట్లాడుతూ.. వల్లభనేని వంశీ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కేసు వెనక్కు తీసుకుంటే మళ్ళీ అరెస్టు చేయడం ఏంటని ప్రశ్నించారు. కక్ష పూరిత రాజకీయాలు చేయడం మంచి పద్ధతి కాదని.. ఇలాంటివి రాజకీయాలలో సరికాదని పేర్కొన్నారు. ఋషికొండ భవనాలు ప్రభుత్వ కట్టడాలు...నిర్మాణాలలో అక్రమాలు జరిగినట్లు నిర్ధారణ అయితే చర్యలు తీసుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను మండలిలో ప్రశ్నిస్తామని.. శాసనసభ విషయంలో పార్టీ వైఖరిని తమ వాళ్ళను అడిగి చెప్తానని.. తనకు తెలియని విషయాన్ని తెలుసుకొని చెప్తానని అనడంలో తప్పు లేదు కదా అని బొత్స అన్నారు. రాష్ట్రంలో నిత్యావసర వస్తువులు ధరలు పెరిగిపోతున్నాయని, పండగ కూడా బాగా చేసు కోలేకపోయారని బొత్స సత్యనారాయణ అన్నారు. ఇంకా వేసవి రాకుండానే పవర్ కట్స్ విధిస్తున్నారని, వైసీపీ హయంలో స్కూల్స్ మూసేసారని దుష్ప్రచారం చేశారని అన్నారు. ఇప్పుడు ఫైల్స్ క్లియరింగ్ ఎందుకు ఆలస్యం అవుతుందని స్వయంగా సీఎం చంద్రబాబు చెప్పారు కదా అని బొత్స ప్రశ్నించారు. ఇప్పటికీ ఒక సిలెండర్ మాత్రమే ఇచ్చారని...తల్లి కి వందనం ఇస్తామని అంటున్నారని.. రైతులను కూటమి ప్రభుత్వం ఆదుకోవడం లేదని, నిరుద్యోగ భృతి ఏమైందని నిలదీశారు. గత 5 ఏళ్లలో జరిగిన దాని కంటే..ఈ 9 నెలల్లో ఎక్కువ జరిగాయని ఆయన అన్నారు. ఈ ప్రభుత్వం మాటల ప్రభుత్వం తప్ప,.. చేతల ప్రభుత్వం కాదని విమర్శించారు. మండలిలో ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తామన్నారు. గత టీడీపీ, వైసీపీ హయంలో భూకుంభకోణంపై వేసిన సిట్ నివేదికను బయట పెట్టాలని డిమాండ్ చేశారు.

## సెంథిల్ బాలాజీ మంత్రిగా కొనసాగాలా ?

న్యూఢిల్లీ,:సెంథిల్ బాలాజీ మంత్రిగా కొనసాగాలా అనే విషయమై అఫిడవిట్ దాఖలు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. చట్టవ్యతిరేకంగా నగదు బట్వాడా కేసులో ఈడీ అరెస్ట్ చేసిన సెంథిల్ బాలాజీ, 417 రోజుల అనంతరం బెయిలుపై విడుదలయ్యారు. విడుదలై మరుసటిరోజే ఆయన మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. మంత్రిగా సెంథిల్ బాలాజి బాధ్యతలు చేపట్టడాన్ని వ్యతిరేకిస్తూ చెన్నైకి చెందిన విద్యాకుమార్ సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. మంత్రి పదవిలో లేననే కారణంతో బెయిలు పొందిన ఆయన, మరుసటిరోజే మంత్రిగా బాధ్యతలు చేపట్టారని, దిగువ కోర్టులో ఈ కేసు విచారణ జరుగుతున్న నేపథ్యంలో, విచారణకు అడ్డంకులు సృష్టించే అవకాశముందని, అందువల్ల ఆయన బెయిలు రద్దు చేయాలని పిటిషన్‌లో కోరారు. ఈ పిటిషన్ గతంలో విచారించిన న్యాయమూర్తులు, సెంథిల్ బాలాజీకి వ్యతిరేకంగా ప్రశ్నలు వేశారు. ఈ క్రమంలో, ఈ పిటిషన్ బుధవారం మళ్లీ విచారణకు రాగా... సెంథిల్ బాలాజీకి బెయిలు రాక ముందు ఈ కేసులో విచారణ జరిపిన ఫోరెన్సిక్ నిపుణుడు ఇప్పుడు గైర్హాజర య్యారని, ప్రస్తుతం ఆయన మంత్రిగా ఉండడంతో నిపుణుడు భయంతో విచారణకు హాజరుకాలేదని, అందువల్ల సెంథిల్ బాలాజీ బెయిలు రద్దు చేయాలని ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం న్యాయవాది వాదించారు. సెంథిల్ బాలాజి మంత్రిగా బాధ్యతలు చేపట్టేందుకు అంత అవసరం ఎందుకని న్యాయమూర్తులు ప్రశ్నించారు. 200 మంది ప్రభుత్వ ఉద్యోగులు సాక్ష్యులుగా ఉన్న నేపథ్యంలో, ఆయన మంత్రిగా ఉంటే ఏం జరుగుతుంది? సెంథిల్ బాలాజి మంత్రిగా కొనసాగాలా? అనే విషయం ఆయన తరఫు వివరణ చెప్పండి. అలా ఆయన మంత్రిగా కొనసాగే పక్షంలో, ప్రాధాన్యత ఆధారంగా విచారణ జరిపించవచ్చంటూ, తదుపరి విచారణ మార్చి 4వ తేదీకి వాయిదావేశారు.

## పార్లమెంట్ ముందుకు కొత్త ఐటి చట్టం

న్యూఢిల్లీ, ప్రస్తుతం అమలులో ఉన్న దశాబ్దాల నాటి ఆదాయపు పన్ను చట్టం స్థానంలో కేంద్రం కొత్త చట్టాన్ని తీసుకురానుంది. దీనిలో భాగంగా ఆదాయపు పన్ను (ఐటీ) నూతన బిల్లు పార్లమెంటు ముందుకు వచ్చింది. విపక్షాల నిరసనల మధ్యే కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టారు. బడ్జెట్‌లో ప్రకటించిన మేరకు బిల్లును తీసుకుని వచ్చారు. అయితే విపక్షాలు సభ నుంచి వాకౌట్ చేశాయి. బిల్లుకు నిరసనగా వాకౌట్ చేయడం గమనార్హం. అనంతరం కాసేపటికే లోక్‌సభ మార్చి 10కి వాయిదా పడింది. 1961లో రూపొందించిన ఆదాయపు పన్ను చట్టానికి, ఎన్నో సవరణలు జరిగాయి. దీంతో సంక్లిష్టంగా తయారైంది. పన్ను చెల్లింపుదార్లకు వ్యయాలూ పెరిగాయి. దీంతో ఈ చట్టాన్ని సమీక్షించి, సరళతరం చేస్తామని 2024 జులై బడ్జెట్‌లో ప్రభుత్వం పేర్కొంది. ఆ మేరకు ఇప్పుడు బిల్లును రూపొందించారు. ఈ చట్టాన్ని సమీక్షించడానికి కేంద్ర ప్రత్యక్ష పన్నుల మండలి ఒక అంతర్గత కమిటీని ఏర్పాటు చేసింది. చట్ట సమీక్షకు 22 ప్రత్యేక సబ్ కమిటీలనూ ఏర్పాటు చేశారు. మొత్తం మీద కొత్త చట్టం సమీక్ష నిమిత్తం 6500 సలహాలను ఆదాయ పన్ను విభాగం అందుకుంది. వీటన్నిటినీ పరిగణనలోకి తీసుకుని, కొత్త బిల్లు తీసుకొచ్చారు. మొన్నటి బడ్జెట్‌లో కూడా ఆదాయపు పన్న విషయంలో సరళీకరణ చేపట్టామని అన్నారు. అందుకు అనుగుణంగా కొట్ట ఐటి చట్టానికి ఇటీవలే కేబినేట్ ఆమోదించింది. దానికి చట్టబద్దత కల్పించేందుకు పార్లమెంటు ముందుకు తీసుకుని వచ్చారు.

## వక్ఫ్ బిల్లుకు రాజ్యసభ ఆమోదం

న్యూఢిల్లీ, 'వక్ఫ్ సవరణ బిల్లు-2024'పై జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) రూపొందించిన నివేదికను కేంద్ర ప్రభుత్వం గురువారం రాజ్యసభలో ప్రవేశపెట్టింది. జేపీసీకి చైర్మన్‌గా వ్యవహరించిన జగదంబికా పాల్, బిజెపి ఎంపీ సంజరు తదితరులు ఈ ముసాయిదా బిల్లుపై తమ నివేదికను హిందీ, ఇంగ్లీష్ భాషల్లో సభ ముందుకు తీసుకొచ్చారు. ఈ బిల్లుపై నివేదికను రాజ్యసభ ఎంపీ మేధా కులకర్ణి సభలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా సభలో గందరగోళం నెలకొంది. నివేదికపై ప్రతిపక్ష ఎంపీలు నిరసన తెలిపారు. తాము సమర్పించిన డిస్సెంట్ (అసమ్మతి) నోట్‌ను తొలగించారంటూ నిరసనకు దిగారు. సభలో పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దీంతో సభను చైర్మన్ జగదీప్ ధన్‌ఖర్ 20 నిమిషాల పాటు వాయిదా వేశారు. అనంతరం సభ ప్రారంభమైనప్పటికీ ప్రతిపక్షాలు తమ నిరసనను కొనసాగించాయి. ఈ నిరసనల మధ్యే ఈ నివేదికకు రాజ్యసభ ఆమోదం తెలిపింది. కాగా, జనవరి 29న ముసాయిదా నివేదికను జెపిసి ఆమోదించిన విషయం తెలిసిందే. బీజేపీ సభ్యులు సూచించిన 14 సవరణలను కమిటీ ఆమోదించింది. అయితే కాంగ్రెస్, డీఎంకే, టీఎంసీ, ఆప్, శివసేన(యూబీటీ), ఏఐఎంఐఎంతోసహా ప్రతిపక్ష సభ్యులు సూచించిన ప్రతి మార్పును కమిటీ తిరస్కరించింది. ఈ సవరణలతో వక్ఫ్‌బోర్డులలో ముస్లిమేతరులు కూడా సభ్యులుగా ఉంటారు. ఈ బిల్లుపై ముస్లింలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టి త్వరితగతిన ఆమోదింపజేసుకుంది.

# బిజెపి దీర్ఘకాలం అధికారంలో కొనసాగెందుకు కృతనిశ్చయంతో ఉంది

న్యూఢిల్లీ,అధికార పార్టీ కి సంస్థాగత మార్పులతో వచ్చే ప్రయోజనాలతో పాటు, రాజకీయ కథన స్వరూపాన్ని నిరంతరం నిర్ణయించే సామర్థ్యంలోనే దాని బలం ఉంది.అధికార భారతీయ జనతా పార్టీ సుధీర్ఘకాలంపాటు అధికారంలో ఉండాలనే కృత నిశ్చయంతో ఉంది.రాబోయే 15 సంవత్సరాలు పార్టీ అధికారంలో ఉంటుందని హెూంమంత్రి అమిత్ షా ఇటీవల పేర్కొన్నారు. అంతకుముందు, 2015లో రాబోయే 30 సంవత్సరాల కాలం బిజెపి యుగం అవుతుందని ఆయన అన్నారు.గుజరాత్ లో రెండు దశాబ్దాలకు మించి పార్టీ అధికారంలో ఉంది. బిజెపి 10 సంవత్సరాలకు పైగా భారతదేశాన్ని పాలించింది. మరో ఐదు సంవత్సరాలపాటు అధికారంలో ఉండేందుకు జూన్ 2024లో వరుసగా మూడవసారి గెలిచింది.

అధికారంలో కొనసాగుతామని బిజెపి అంత ఖచ్చితంగా ఎలా చెప్పగలుగుతుంది?

ఎక్కువ కాలం అధికారాన్ని నిలుపుకునే లక్ష్యంతో బిజెపి సంస్థాగత మార్పులు చేసింది. అక్రమాలను వ్యవస్థీకృతం చేశారని, అందుకే ఈ పోరాటం ఒక పార్టీకి వ్యతిరేకంగా కాకుండా భారత రాజ్య "యావత్ యంత్రాంగానికి" వ్యతిరేకంగా సాగుతుందని ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ పేర్కొన్నారు. పత్రికా స్వేచ్ఛ, స్వతంత్ర న్యాయవ్యవస్థ, నిష్పాక్షికమైన, తటస్థమైన పారదర్శక ఎన్నికల కమిషన్ లేకుండా ఎన్నికలు న్యాయంగా జరగవని ఆయన అన్నారు. అయితే, బిజెపి నిరంతరం సాధించే ఎన్నికల విజయాలను అక్రమాలు మాత్రమే వివరించలేవు. ఓటర్లను ఆకర్షించడానికి సంక్లిష్టమైన వ్యూహాలను, రాజకీయ కథనాలను బిజెపి ఉపయోగిస్తుంది.ప్రతిపక్షాలు బిజెపి రాజకీయ వ్యూహాన్ని అర్థం చేసుకోవాలి.బిజెపి తన సైద్ధాంతిక మాతృ సంస్థ అయిన రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్(ఆర్ఎస్ఎస్) మద్దతుతో ఒక దీర్ఘకాలిక ప్రణాళిక ప్రకారం పనిచేస్తున్నట్లు కనిపిస్తోంది.జమ్మూ కాశ్మీర్‌లో జరిగినట్టుగా అధికారంలోవున్న పార్టీ పార్లమెంటరీ నియోజకవర్గాల హద్దులు నిర్ణయించే ప్రక్రియను(డీలిమిటేషన్) తనకు అనుకూలంగా మలుచుకోవడం(గెర్రీమాండరింగ్) దీనికి సూచిక. అనేక రాష్ట్రాలలో అధికారాన్ని చేజిక్కించుకోవడానికి అది రాజకీయ పార్టీలను చీల్చి ప్రభుత్వాలను ఏర్పాటు చేయడం. తనకు అనుకూలంగా పనిచేసే ఎన్నికల కమిషనర్లను నియమించుకోవడానికి వారి నిమామక ప్రక్రియనే మార్చటం వంటి చర్యలు దాని వ్యూహంలో భాగంగా ఉన్నాయి.ప్రతిపక్షానికి దీర్ఘకాలిక వ్యూహం అంటూ ఏమీ లేదు. అది పూర్తిగా ప్రతిచర్యాత్మకమైనదిగా(రియాక్టివ్) ఉంది. ఇది రాజకీయంగా కూడా అంత చురుగ్గా లేదు.ప్రతిపక్షం తరచుగా బిజెపి కథనానికి ప్రతి-కథనాన్ని అందించడానికి ఇబ్బంది పడుతుంది. బిజెపి ప్రతిపక్ష సంభావ్య ప్రతిచర్యను పరిగణనలోకి తీసుకోవటమే కాకుండా, ఆ ప్రతి-కథనాన్ని కూడా తన ప్రయోజనం కోసం ఆయుధంగా మలుచుకుంటుంది. బిజెపి చర్యలను ప్రతిపక్షం ఏమాత్రం ఊహించలేకపోతోంది.బిజెపిని ఎదుర్కోవడంలో ప్రతిపక్షానికి అత్యంత ముఖ్యమైన సవాలుగా ఇది ఇప్పటివరకు నిలిచింది.గత 10 సంవత్సరాలకుపైగా కేంద్రంలో కొనసాగుతున్న బిజెపి పాలనకు చెందిన మెజారిటీవాద(మెజారిటేరియన్) ఎజెండాకు ప్రత్యామ్నాయ దృక్పథాన్ని ప్రతిపక్షం అందించలేకపోయింది.ప్రతిపక్ష పార్టీలు ప్రతి బిజెపి నినాదాన్ని, ప్రచారాన్ని స్వతంత్రంగా విమర్శిస్తుంటాయి. అయితే ఈ విమర్శలన్ని కలిసి ఒక ప్రత్యామ్నాయ సామాజిక దృక్పథానికి సమానం కాజాలవు. రాజ్యాంగ పరిరక్షణ కోసం, కుల గణన కోసం చేస్తున్న ప్రచారం ద్వారా ఒక ప్రత్యామ్నాయ దృక్పథాన్ని అందించేందుకు కాంగ్రెస్ చేరువ అయింది. అయితే ప్రతి రాష్ట్రంలో వైవిధ్యాలకు కారణమయ్యే సూక్ష్మ-గతిశీలతలలో పొరలు పొరలుగా పాతుకుపోయిన బిజెపి సామాజిక దృక్పథాన్ని ఎదుర్కోవడంలో కాంగ్రెస్ పార్టీ ప్రభావవంతంగా లేదు .ఉదాహరణకు, 2024 సార్వత్రిక ఎన్నికల సమయంలో రాహుల్ గాంధీ నాయకత్వంలోని ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్ని పరిరక్షించటం, ఉద్యోగాలలో రిజర్వేషన్లను కాపాడటం వంటి విషయాలచుట్టూ



ఒక ప్రచారాన్ని ప్రారంభించగలిగింది. అది కొంత లాభాన్ని తెచ్చిపెట్టింది.అయితే, బిజెపి ఇటువంటి ప్రతి-కథనాలకు అప్రమత్తమౌతూ తన వ్యూహాలను సవరించుకుంటుంది. రాజ్యాంగాన్ని పరిరక్షించడం అనే కథనాన్ని స్వంతం చేసుకోవటానికి అది వేగంగా కదిలింది. అదేవిధంగా, పెరుగుతున్న యువత నిరుద్యోగ సమస్యకు తాత్కాలిక పరిష్కారంగా ఇంటర్న్ షిప్ లను అందించే ఆలోచనను ముందుకు తీసుకువచ్చింది.చివరికి రాజకీయ చర్చ(పొలిటికల్ డిస్ కోర్స్ )కు సంబంధించిన షరతులను బిజెపి నిర్ణయిస్తుంటే ప్రతిపక్షం కేవలం తాత్కాలికంగా ప్రతిస్పందిస్తుంది.ఉదాహరణకు మతపరమైన ధ్రువణత(పోలరైజేషన్)ను ఉత్పన్నం చేయడానికి బిజెపి మైనారిటీలను లక్ష్యంగా చేసుకుంటుందనే వాస్తవాన్ని పరిగణనలోకి తీసుకున్నప్పుడు అది అంతటితో ఆగదు. అటువంటి పరిస్థితి నుంచి జనించే రాజకీయ ఎంపికలను, దృశ్యాలను కూడా అది క్రమంలో ఉండేలా చూస్తుంది.తత్ఫలితంగా ఉద్భవించే మతపరమైన మైనారిటీల ప్రతిస్పందనలను బిజెపి అంచనా వేసి, వాటిని తన ఎన్నికల లెక్కల్లో కారకం చేస్తుంది.మైనారిటీ అనుకూల, దళిత అనుకూల పార్టీలు ప్రాతినిధ్యం వహించడానికి, ప్రతిపక్ష లౌకిక పార్టీల నుండి వారిని దూరం చేయడానికి కావలసిన వ్యూహాన్ని బిజెపి అమలుచేస్తుంది. అసదుద్దీన్ ఒవైసీ నేతృత్వంలోని ఆల్ ఇండియా మజ్లిస్-ఎ-ఇత్తెహాదుల్ ముస్లిమీన్(ఏఐఎమ్ఐఎమ్), ప్రకాష్ అంబేద్కర్ నేతృత్వంలోని వంచిత్ బహుజన్ అఘాడి వంటి పార్టీలు ఎప్పుడూ ప్రతిపక్ష కూటమిలో చేరకుండా పరోక్షంగా బిజెపిని ఎన్నికలలో బలోపేతం చేస్తాయి. అయితే, ఈ పార్టీలు బిజెపి, ప్రతిపక్ష పార్టీలను విమర్శిస్తూనే ఉంటాయి.మరో దళిత పార్టీ అయిన బహుజన్ సమాజ్ పార్టీ కూడా ఇదే వైఖరిని తీసుకుంటుంది. తాము బిజెపి, ప్రతిపక్ష కూటమిలతో సమాన దూరం పాటిస్తున్నట్లు పేర్కొంటుంది.బిజెపి ఈ పరిణామాలను ముందుగానే ఊహించినట్లు కనిపిస్తుంది. అయితే, ప్రతిపక్షం మాత్రం తన రాజకీయ చర్చల పర్యవసానాలను గ్రహించటంలో అంత తెలివిగా వ్యవహరించటం లేదు. నిజానికి ప్రతిపక్ష పార్టీల రాజకీయ చర్చను బిజెపి తరచుగా ఈ పార్టీలు ఊహించని విధంగా ఉపయోగించుకుంటుంది.ఉదాహరణకు హర్యానా రాష్ట్ర ఎన్నికల్లో, రైతుల నిరసనల మీద, నాలుగు సంవత్సరాల కాంట్రాక్టుల కారణంతో కోపంగా ఉన్న సాయుధ దళాలలో అగ్నివీర్లుగా చేరాలని కోరుకునే యువతపైన, మాజీ రెజ్లింగ్ సమాఖ్య అధిపతి లైంగిక వేధింపులకు పాల్పడ్డారని ఆరోపిస్తూ ఆందోళన చెందుతున్న మహిళా రెజ్లర్ల నిరసనలపైన ఆధారపడి కాంగ్రెస్ విజయం సాధించడానికి ప్రయత్నించింది.జాట్లను, జాట్లు కానివారిని కులాల వారీగా విభజించి బిజెపి ఈ నిరసనలను తెలివిగా ఉపయోగించుకుంది. ఈ విభజన స్వభావాన్ని, దాని పర్యవసానాలను రాష్ట్రంలోని ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ అర్థం చేసుకోగలిగేటప్పటికి సమయం మించిపోయింది. అలా కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయింది.అలాగే, మహారాష్ట్రలో బిజెపి మరాఠా వ్యతిరేక భావాన్ని ప్రోత్సహించింది. గుజరాత్ ఎన్నికల్లో గెలవడానికి పటేల్ వ్యతిరేక భావాలను, తరువాత రాజ్‌పుత్ వ్యతిరేక భావాలను ఉపయోగించింది.

# రజిని 2.0.. ఇంత ఫ్రస్టేషన్ ఎందుకు మేడం..?




అమరావతి,మాజీ మంత్రి విడదల రజినీ విపరీతమైన ఫ్రస్టేషన్‌లో ఉన్నట్లు కనిపిస్తున్నారు. జగన్ కేబినెట్‌లో మినిస్టర్‌గా ఉన్నప్పుడు కూడా ఎప్పుడూ పరుష పదజాలం వాడని ఆమె ఇటీవల సవాళ్లు విసురుతూ.. తన రాజకీయ గురువు ప్రత్తిపాటి పుల్లారావుని టార్గెట్ చేస్తుండటం అభద్రతాభావంతోనే అన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. వైసీపీ హయాంలో పలు అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్న ఆమె ఓటమి తర్వాత పార్టీ మారడానికి ప్రయత్నించారన్న ప్రచారం జరిగింది. అయితే అది సాధ్యపడక పోవడంతో ఇప్పుడు కేసుల భయంతో సవాళ్ల పర్వానికి తెర లేపుతున్నారంటున్నారు. అసలు ఆమెలోని కొత్త కోణంపై జరుగుతున్న చర్చేంటి.తనపై కేసు నమోదు అవ్వగానే మాజీ మంత్రి విడదల రజినీ వాయిస్ సడన్‌గా మారిపోయింది. మునుపెన్నడూ లేని విధంగా తెగ ఆవేశపడిపోతున్నారామె.. 2019 ఎన్నికల్లో చిలకలూరిపేట నుంచి టీడీపీ టికెట్ ఆశించిన ఆమె.. అది దక్కక పోవడంతో వైసీపీ బాట పట్టారు. అప్పటికే చిలకలూరిపేటలో టీడీపీ నుంచి సీనియర్ నేత, మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు చక్రం తిప్పుతున్నారు. రజినీని టీడీపీలోకి తీసుకొచ్చి ప్రోత్సహించింది ఆయనే.. అలాంటి రాజకీయ గురువుపై తిరుగుబాటు చేసిన రజినీ వైసీపీ నుంచి పోటీ చేసి ప్రత్తిపాటి పుల్లారావు లాంటి దిగ్గజాన్ని ఓడించడం అప్పట్లో పెద్ద సంచలనం రేపింది..మొదటి సారి ఎమ్మెల్యేగా గెలిచిన రజినీకి మంత్రివర్గ విస్తరణలో జగన్ కేబినెట్ బెర్త్ ఇచ్చారు. మంత్రిగా పని చేసినప్పుడు కూడా రజినీ ఏనాడు ప్రత్యర్థులపై పరుష పదజాలంతో విరుచుకు పడలేదు. అయితే ఆమె తన పీఏ, కుటుంబ సభ్యులతో కలిసి అవినీతికి పాల్పడి పెద్దఎత్తున కూడబెట్టుకున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తాయి. ఎన్నికల్లో ఓటమి తర్వాత వివిధ ఆరోపణలకు సంబంధించి ఆమె నగదు తిరిగి చెల్లించి సెటిల్‌మెంట్లు చేసుకున్నారంట. ఆ క్రమంలో చిలకలూరిపేట పోలీస్ స్టేషన్‌లో రజినిపై.. ఇటీవల ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు అయ్యింది. టీడీపీ అధ్యక్షుడు పిల్లి కోటి ఇచ్చిన ఫిర్యాదు మేరకు 2019 లో సీఐగా ఉన్న సూర్యనారాయణతో పాటు, రజిని పీఏలు నాగఫణీంద్ర, రామకృష్ణపై కూడా కేసు నమోదు చేశారు.తనపై కేసుల నమోదు కావడానికి ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు కారణమని భావిస్తున్న రజినీ.. ఓ రేంజ్‌లో చెలరేగి పోయారు. టైమ్ వచ్చినపుడు అందరి లెక్కలూ తేలుస్తానని ఆమె అన్నారు. గత ఎన్నికల్లో వైసీపీ అధిష్టానం ఆదేశాల మేరకు తాను%ొ% చిలకలూరిపేట వదలి వెళ్లానని.. అంతే తప్ప.. నియోజకవర్గాన్ని వీడే ప్రసక్తే లేదన్నారు మాజీమంత్రి. 30 ఏళ్ల పాటు తాను అక్కడే ఉంటానంటూ ఘాటుగానే స్పందించారు. అందరికీ ఫ్యామిలీలు ఉన్నాయనే విషయాన్ని పుల్లారావు గుర్తు పెట్టుకోవాలని వ్యాఖ్యానించారు రజినీ. రాజకీయాల నుంచి రిటైర్ అయిపోయినా.. వారిని వదలనంటూ వార్నింగ్ కూడా ఇచ్చేశారు. దానిపై ప్రత్తిపాటి కూడా ధీటుగానే స్పందించారురజినీ ఆ స్థాయిలో సవాలు విసరడం పొలిటికల్ సర్కిల్స్‌లో హాట్ డిబేట్‌గా మారింది. మునుపెన్నడూ లేని విధంగా రజినీ అలా చెలరేగిపోవడంపై వైసీపీ నేతలు కూడా ఆశ్చర్యపోతున్నారంట.. గత ఎన్నికల్లో చిలకలూరిపేట నియోజకవర్గం కాకుండా.. రజినీని గుంటూరు నుంచిపోటీ చేయించారు జగన్. అభ్యర్థుల అందరిపైనా సర్వేలు చేయించిన వైసీపీ అధినేత.. రాష్ట్రవ్యాప్తంగా పలువురి స్థానాలను మార్చేశారు. రజినీ చిలకలూరిపేటలో గెలవడం అసాధ్యమని సర్వేల్లో తేలడంతో ఆమెను గంటూరు వెస్ట్‌కి మార్చినా ఆమె గట్టెక్క లకపోయారు.రజిని మంత్రిగా ఉన్న టైమ్‌లో మైనింగ్, ఇసుక తరలింపులో దందాలు నడిచారన్న ఆరోపణలున్నాయి. తన పీఏల సాయంతో క్రషర్ యాజమానులను బెదిరించారని.. పెట్రోలు బంకులను కూడా ఆమె లాక్కున్నారంటూ ఆరోపణలు వచ్చాయి. దాంతో పాటు నాడు తెలుగుదేశం నేతలపై కేసులు పెట్టించారని.. తద్వారా ఎంతోమంది కార్యకర్తలు కూడా ఇబ్బంది పడ్డారని.. టీడీపీ ఆరోపిస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక.. చాలామందిపై కేసులు నమోదు అవుతున్న నేపథ్యంలో రజినీపైనా కేసు పెట్టడంతో ఆమె తీవ్ర ఆగ్రహానికి గురయ్యారనే టాక్ నడుస్తోంది.30ఏళ్లు చిలకలూరిపేటలోనే రాజకీయం చేస్తానని.. ప్రత్తిపాటి పుల్లారావు ఎక్కడున్నా వదిలేది లేదంటూ స్ట్రాంగ్ వార్నింగ్ ఇవ్వడం హాట్ టాపిక్‌గా మారింది. రజినీ ఆ స్థాయిలో ఫైర్ అవ్వడానికి భవిష్యత్తు అగమ్య గోచరంగా మారడమే కారణమంటున్నారు. ఎన్నికల ఫలితాల తర్వాత కొంత కాలం సైలెంట్‌గా ఉన్న విడదల రజినీ.. రాజకీయ అండ కోసం జనసేనలో చేరడానికి ప్రయత్నించారంట. ప్రస్తుతం జనసేనలో ఉన్న మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి ద్వారా జనసేనలోకి వెళ్లడానికి ట్రై చేశారన్న ప్రచారం జరిగింది అయితే ఆమెపై ఉన్న అవినీతి ఆరోపణలతో జనసేన నుంచి గ్రీన్ సిగ్నల్ రాలేదంట.. కూటమి పార్టీల్లో చేరే అవకాశం ఎలాగూ లేక పోవడంతో.. ఆమె వైసీపీలోనే భవిష్యత్తు వెతుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.రజినీ కోరికను మన్నించి జగన్ ఆమెను తిరిగి చిలకలూరిపేట ఇన్చార్జ్‌గా ప్రయటించడంతో.. ఆమె అక్కడ తన పునాదులు బలోపేతం చేసుకునే పనిలో పడ్డారు. తనపై కేసు నమోదవ్వడంతో ఉలిక్కిపడిన ఆమె.. తనలోని మరో కోణం చూపిస్తున్నారు. తన రాజకీయ గురువు ప్రత్తిపాటిపై రజినీ ఆ స్థాయిలో ధ్వజమెత్తడం ఇదే తొలిసారి.. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు కూడా ఆమె ఎవరినీ దూషించడం కాని, సవాళ్లు విసరడం కాని చేసిన దాఖలాలు లేవు.. వైసీపీ అధిష్టానం నుంచి ఆదేశాలు వచ్చినా ఆమె ప్రత్తిపాటి పుల్లారావుపై గతంలో ఎప్పుడు ఈ స్థాయిలో వార్నింగ్ ఇవ్వలేదు. అయితే తాజాగా ఆమె బరస్ట్ అవ్వడానికి కేసుల భయమే కారణమంటున్నారు. మరి చూడాలి ముమ్ముందు ఎలాంటి పరిణామాలు చోటు చేసుకుంటాయో?

## మాజీ ఎమ్మెల్యే నేరాలు అంతా ఇంతా కావు

అమరావతి,వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ ఓ విధ్వంసకారుడని ఆర్టీసీ చైర్మన్, తెలుగుదేశం పార్టీ కృష్ణాజిల్లా అధ్యక్షులు కొనకళ్ల నారాయణరావు అన్నారు. వల్లభనేని వంశీ అరెస్టు నేపథ్యంలో గురువారం టీడీపీ కార్యాలయంలో కొనకళ్ల నారాయణరావు మీడియా సమావేశంలో మాట్లాడుతూ... 2023లో గన్నవరం టీడీపీ కార్యాలయంపై వల్లభనేని వంశీ దాడి చేయించి విధ్వంసం సృష్టించారని మండిపడ్డారు. అనేక మంది టీడీపీ నేతలపై తప్పుడు కేసులు పెట్టించి వేధించారని అన్నారు. టీడీపీ కార్యాలయంపై ఆయనే దాడి చేయించి టీడీపీ నేతలను అరెస్ట్ చేయించారని చెప్పారు. కొంతమంది తెలుగుదేశం పార్టీ మహిళా నేతలను కూడా జైలుకు పంపించారని మండిపడ్డారు. గన్నవరంలో వంశీ అరాచకాలు అన్నీ ఇన్నీ కావని చెప్పుకొచ్చారు. అధికార దుర్వినియోగానికి పాల్పడి కొన్ని వందల కోట్ల రూపాయలు దోచుకున్నారని విమర్శించారు. వల్లభనేని వంశీపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో ఫిర్యాదుదారుడైన సత్యవర్ధన్‌ను కిడ్నాప్ చేసి బెదిరించాడని ధ్వజమెత్తారు. సత్యవర్ధన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు వల్లభనేని వంశీపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కింద కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు కొనకళ్ల నారాయణరావు పేర్కొన్నారు.

వల్లభనేని చరిత్ర మొత్తం నేరమయం : ఎంపీ ప్రణవ్‌గోపాల్

ఒక నేరాన్ని కప్పిపుచ్చుకునేందుకు మరో నేరానికి మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ పాల్పడ్డారని వీఎంఆర్‌డీఏ చైర్మన్ ఎంవీ ప్రణవ్ గోపాల్ చెప్పారు. వంశీ గత చరిత్ర అంతా నేర మయమని ఆరోపించారు. జగన్ గ్యాంగ్‌లో చేరి అనేక అక్రమాలకు పాల్పడ్డారని అన్నారు. దళిత యువకుడు సత్యవర్ధన్ కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వల్లభనేని వంశీ అరెస్టు జరిగిందన్నారు. ఈ అరెస్టును ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు హర్షం వ్యక్తం చేస్తున్నారని ప్రణవ్ గోపాల్ చెప్పారు.

వంశీ, దేవినేని అవినాష్, కొడాలి నాని చీడపురుగులు : నాదెండ్ల బ్రహ్మం

వల్లభనేని వంశీ లాంటి వారిని వేటాడే ఆట మొదలైందని టీడీపీ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నాదెండ్ల బ్రహ్మం తెలిపారు. వంశీ , దేవినేని అవినాష్ , కొడాలి నాని చీడపురుగులు అని విమర్శించారు. కన్నతల్లి లాంటి పార్టీ కార్యాలయంపై దుర్మార్గులు దాడి చేశారని మండిపడ్డారు. ఎన్టీఆర్ కుమార్తె నారా భువనేశ్వరిని ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడిన వంశీకి తగిన శాస్తి జరిగిందని చెప్పారు. వంశీ అరెస్టుతో కూటమికి ఓటేసిన ప్రజలంతా హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారని అన్నారు.నారా లోకేష్ రెడ్ బుక్ ఓపెన్ అయితే రిజల్ట్ ఎలా ఉంటుందో ఈరోజు నుంచి తెలుస్తుందని చెప్పారు. వంశీ, వంశీ అనుచరులు తన ఇంటిపైన దాడికి వచ్చిన సందర్భంలో ఆనాడు తాడేపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశానని తెలిపారు. తాను ఇచ్చిన ఫిర్యాదుపై తక్షణమే పోలీసులు చర్యలు తీసుకోవాలని నాదెండ్ల బ్రహ్మం కోరారు.

## మీరు చేసి చేసినా చూస్తూ ఊరుకోవాలా..?

అమరావతి, దెందులూరు వైసీపీ మాజీ ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి, టీడీపీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మధ్య వివాదం మరింత ముదురుతోంది. వట్లూరులోని ఓ ఫంక్షన్ హాల్లో వీరి మధ్య రాజుకున్న వివాదం నియోజకవర్గ స్థాయి దాటి రాష్ట్రస్థాయిలో పొలిటికల్ హాట్ టాపిక్‌గా మారింది. ఇప్పటికే గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత వల్లభనేని వంశీ అరెస్టు పెను సంచలనం సృష్టిస్తోంది. కాగా, ప్రస్తుతం ఏలూరు జిల్లాలో వైసీపీ, టీడీపీ నేతల మధ్య ఘర్షణ వాతావరణం సైతం ఉత్కంఠ రేకెత్తిస్తోంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతమనేని మాట్లాడుతూ..కొంతమంది తమ ఉనికి కాపాడుకోవడానికి సంచలనాలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారు. వైసీపీ నేతలు చేసిన అరాచకాన్ని ఏపీ ప్రభుత్వం, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకువెళ్తానని తెలిపారు. చట్టం ప్రకారం కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఉద్దేశపూర్వకంగా నియోజకవర్గంలో గొడవలు సృష్టించేందుకు అబ్బయ్య చౌదరి ప్రయత్నించారని ఆరోపించారు. వైసీపీ నేతలు అలా చేస్తుంటే మేము చూస్తూ ఊరుకోనే పరిస్థితి లేదని తేల్చిచెప్పారు. ఘటనపై విచారణ చేపట్టి కచ్చితంగా చర్యలు తీసుకుంటామని ఎస్పీ చెప్పారని పేర్కొన్నారు. వాళ్లది దొంగల పార్టీ. మీకు సంస్కారం లేదు కాబట్టే సంస్కార హీనులుగా ప్రవర్తించారని దుయ్యబట్టారు.

# కులాల బుజ్జగింపులు

హైదరాబాద్, తెలంగాణలో పంచాయితీ ఎన్నికల వేళ కుటగణన చిచ్చురేపుతోంది. పార్టీపరంగా బిసిలకు 42శాతం రిజర్వేషన్లు అందిస్తామని సిఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక అసెంబ్లీ సమావేశంలో ప్రకటించారు. అన్ని పార్టీలు ఇలాగే చేయాలన్నారు. అసెంబ్లీలో బిల్లు పెట్టాలని బిజెపి, బిఆర్ఎస్ చేసిన డిమాండ్ ముందుకు రాలేదు. సుప్రీం తీర్పు మేరకు రిజర్వేషన్లు 50శాతం మించరాదు. దీంతో బిల్లు పెట్టే ప్రసక్తి ఉండదు. కానీ రాజకీయంకోసం బిఆర్ఎస్ డిమాండ్ చేసింది. ఇప్పుడు అదే నినాదంతో ఊరూవాడా ఊరేగుతోంది. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం సమగ్ర కులగణన చేపట్టింది. అది ఏ మేరకు చట్టబద్ధతతో, ఎన్ని విధాలుగా ఉపయోగపడుతుందో కాలమే చెప్పాలి. ఇప్పటికే ఓట్ల కోసం బిసి లెక్కలు వేసిన కర్ణాటక, బీహార్, ఎపి రాష్ట్రాలు బిసి జనాభాకు కొత్తగా చేసిందేమీ లేదు. కేంద్రం చొరవలేకుండా జనాభా లెక్కలకు విలువ లేదని రాష్ట్రాలకు కూడా తెలుసు. జనాహభా లెక్కల ద్వారానే బిసిల లెక్కలు తేల్చాలన్న డిమాండ్ కూడా ఉంది. ఎస్‌సి రిజర్వేషన్లలో విభజనను రాష్ట్రాలు చేసుకో వచ్చని సుప్రీం కోర్టు తేటతెల్లం చేసింది. దీంతో తెలంగాణలో ఓ అడుగు ముందుకు పడింది. అయితే అది సమగ్రంగా లేదని తాజాగా మందకృష్ణ అంటున్నారు. ఎబిసిడి వర్గీకరణ చేయాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు. ఎస్సీ వర్గీకరణపై ఆగస్టు 2024లో సుప్రీం ఈ మాట చెప్పినా బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఒక్కటి కూడా రిజర్వేషన్ల అంశంపై చర్చించడం లేదు. ఆయా రాష్ట్రాల్లో ఒత్తిడి కూడా కనిపించడం లేదు. తెలంగాణలో మాత్రమే ప్రభుత్వం అధ్యయన కమిటీని వేసి, 60 రోజుల్లో దళిత ఉపకులాల లెక్కల నివేదిక ఇవ్వాలని అక్టోబర్ 2024లో ఏకసభ్య కమిషన్ నియమించింది. నివేదిక రావడంతో అసెంబ్లీలో దీనిని ప్రవేశ పెట్టారు. ఆమేరకు రిజర్వేషన్లు ప్రకటించారు. తెలంగాణలో బిసిలను, మాదిగలను మచ్చిక చేసుకునే ప్రయత్నాల్లో బిజెపిక దూకుడు పెంచింది. వారికి తామే వారసులం అన్నరీతిలో ప్రకటనలు చేస్తున్నారు. రాజ్యాంగబద్ధంగా రాష్ట్రాలు ఎస్‌సి రిజర్వేషన్లను ఉపకులాలకు పంచవచ్చని సుప్రీకోర్టు చెప్పింది. తెలంగాణ ఈ విషయంలో రెండు అడుగులు వేసింది కాబట్టి ఆయా నేతలతో వాటి అమలు కోసం ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలి అనే వ్యూహంలో ఉన్నాయి. అందుకే ఒకరికి రాజ్యసభ సభ్యత్వం ఇచ్చి, మరొకరికి పద్మశ్రీ ఇచ్చింది. తెలివిగా బిసి ఉద్యమనేత కృష్ణయ్యకు రాజ్యసభను, ఎస్సీవర్గీకరణ కోసం పోరాడిని మందకృష్ణకు పద్మశ్రీని ప్రకటించింది. ఇది రాజకీయ లబ్దికోసంచేసిందే తప్ప ప్రేమతో చేసింది కాదు. ఒకరికి పద్మశ్రీ, మరొకరికి రాజ్యసభ పదవి కట్టబెడితే ఆయా నేతలు ప్రాతినిధ్యం వహిస్తున్న వర్గాలకు లభించేదేమిటన్నదే ప్రశ్న. కులాల పరంగా వారికి న్యాయం చేయకుండా ఇలాంటి డ్రామాలు చేస్తున్నారు.

# ఢిల్లీలో కేజ్రీవాల్ ఉచిత హామీల చిట్టా అబ్బో..



న్యూఢిల్లీ, ఢిల్లీ సిఎంగా ఉన్న సమయంలో కేజ్రీవాల్ఉచిత పథకాల పేరుతో పంపదేరం సాగించారు. అందుకే తనకు తిరుగులేదని నిరూపించారు. పంజాబ్‌లో కూడా ఇదే ఎత్తుగడతో అధికారం దక్కించుకున్నారు. తనకు తిరుగులేదనుకున్న కేజ్రీవాల్ తన ఇంటిని అద్దాలమేడగా తీర్చి దిద్దుకున్నారు. తనకు తిరుగు లేదని, బటన్ నొక్కడం వల్ల ప్రజలంతా తనకే ఓటేస్తారని ఎపిలో జగన్ కూడా నమ్మారు. అందుకే విశాఖ రుషికొండలో అత్యాధునిక సౌధాలు నిర్మించుకున్నారు. మళ్లీ తానే సిఎంను అవుతానని, విశాఖ నుంచి పాలిస్తానని ప్రకటించుకున్నారు. ప్రజలు ఓడించారు.. లేకుంటే ఎపి మరింత దోపిడీకి గుయ్యేది. తెలంగాణలో కూడా ఇలాగే కెసిఆర్ ఓడిపోయి ఫామ్‌హౌజ్÷-కే పరిమితం అయ్యారు. ఉచిత పథకాలతో ప్రజలనుమచ్చిక చేసుకుని, అభివృద్ధిని అటకెక్కించిన ఈ ముగ్గురు నేతలు వరుసగా పరాజయం పొందారు. ఈ ముగ్గురి దారి ఒకటేనని ఇప్పుడు అర్థం చేసుకోవచ్చు. ముగ్గురూ అధికారం కోసం అనేక పథకాలు ప్రకటించారు. అభివృద్ధిని దారి మళ్లించారు. ప్రజలను నమ్మించి నట్టేట ముంచారనడం లో సందేహం లేదు. వీరి కారణంగా ఆయా రాష్ట్రాలు దివాళా తీసాయి. ఇకపోతే ఢిల్లీ బడ్జెట్ రూ. 76 వేల కోట్లు అయితే ,అందులో దాదాపు రూ. 15వేల కోట్లకు పైగా ఉచితాలకు, సబ్సిడీలకే ఖర్చవుతుందని, రూ. 8,159 కోట్ల మేరకు బడ్జెట్ లోటు ఏర్పడుతుందని లెక్కలు తేలాయి. పెద్ద ఎత్తున అప్పులు చేయక తప్పదని తెలిసి కూడా కేజ్రీవాల్ తిరిగి అధికారంలోకి రావడానికి ప్రజలకు అనేక హామీలను కురిపించారు. జాతీయ చిన్నపొదుపు మొత్తాల నిధి నుంచి కూడా ఆప్ ప్రభుత్వం అప్పులు చేసి రోజువారీ ఖర్చులను భరించాల్సి వచ్చింది. మహిళలకు ముఖ్యమంత్రి మహిళా సమ్మాన్ యోజన క్రింద నెలకు రూ. 2100 చొప్పున నగదు బదిలీ చేస్తామని, ఆలయాలు, గురుద్వారాల్లో పూజారులకు నెలకు రూ. 18వేల చొప్పున గౌరవ వేతనం చెల్లిస్తామని, ఆటోడ్రైవర్లకు, వారి కుటుంబ సభ్యులకు కూడా బీమా, వివాహాలు, స్కూలు యూనిఫారంల రూపంలో ఆర్థిక సహాయం అందిస్తామని, ఢిల్లీలో అద్దె గృహాలలో ఉన్న వారందరికీ ఉచిత విద్యుత్, నీరు సరఫరా చేస్తామని మొన్నటి ఎన్నికల్లో ఆప్ అధినేత కేజ్రీవాల్ హామీలు ప్రకటించారంటే.. ఆయన అధికార కండూతి ఎంతగా ఉందో అర్థం చేసుకోవచ్చు. కేజ్రీవాల్ కంటే ఒక అడుగు ముందుకు వేసి మహిళలకు రూ. 2500 చొప్పున నెలకు చెల్లిస్తామని, గర్భిణీ స్త్రీలకు రూ. 21వేలతో పాటు ఆరు పోషకాహార కిట్లను పంచిపెడ్తామని బీజేపీ ప్రకటించింది. ఢిల్లీ మాత్రమే కాదు, ఇప్పుడు యావద్దేశమూ ఉచితాల బాటలో పయనిస్తోంది. 2024-25లో 9 రాష్ట్రాలు మహిళలకు నగదు బదిలీ క్రింద రూ. లక్ష కోట్లు ఖర్చు పెట్టాయని చట్టసభల పనితీరును అధ్యయనం చేసే పీఆర్ఎస్ పరిశోధనా సంస్థ వెల్లడించింది. ఇలా చెప్పుకుంటూ పోతే ఒక్కో రాష్ట్రం ఒక్కో విధంగా ఉచితాలతో సాగుతున్నాయి. రాష్ట్రం ఏమైనా ఫర్వాలేదన్న ధోరణిలో అధికారమే అంతిమ లక్ష్యంగా పార్టీలు ఎజెండాలు ప్రకటించుకుంటున్నాయి. కేంద్ర ఆర్థిక పరిస్థితి కూడా అంత సవ్యంగా ఏమీ లేదు. ఈ ఆర్థిక సంవత్సరాంతా నికి మార్కెట్ అప్పులతో సహా కేంద్రం అప్పులు రూ. 185 లక్షల కోట్లకు చేరుకోబోతున్నాయి. జీడీపీలో 56.8 శాతం దేశం అప్పులే ఉన్నాయి. ప్రతి ఏడాదీ రూ. 30 లక్షల కోట్లు ప్రభుత్వం అదనంగా అప్పులు చేయాల్సి వస్తున్నది. రాష్ట్రాల పరిస్థితి కూడా ఇంతకంటే దారుణంగా ఉన్నది. ఎన్నికల్లో గెలిచేందుకు రకరకాల ఉచితాలను ప్రకటించిన ప్రభుత్వాలు వాటిని అమలు చేయడం కోసం నానా కష్టాలు పడాల్సి వస్తోంది. దేశం సంపదలో 40 శాతం పైగా కేవలం ఒక శాతం సంపన్నులు కబళించినట్లు లెక్కలు చెబుతున్నాయి. కార్పొరేట్లకు, సంపన్నులకు రుణాలను రద్దు చేయడం, భారీ ప్యాకేజీని ప్రకటించడం, కొంతమంది సంపన్నులకు అనుకూలంగా విధానాలను రూపొందించడాన్ని మానుకోవాలి. నిజానికి ఉచితాలను అమలు చేస్తున్న పార్టీలు రాజకీయ ప్రయోజనాలు పొందేందుకు పన్నుల రూపంలో తిరిగి ప్రజల జేబులు కొడుతున్నాయి. ఈ దుర్మార్గాన్ని సామాన్యులు, మధ్యతరగతి వర్గాలు ఆలోచించాల్సిన అవసరం ఉన్నది. ఉచితాల వల్ల జరిగే భారీ వ్యయాన్ని భరించేందుకు ఆర్థిక లోటు లక్ష్యాలను, పెట్టుబడి, రెవిన్యూ వ్యయాలను, మౌలిక సదుపాయాలకు పెట్టే ఖర్చును రాష్ట్ర ప్రభుత్వం సవరించాల్సి వస్తోంది. సబ్సిడీల వల్ల కొన్ని సందర్భాల్లో పెట్టిన ఖర్చు తిరిగి వస్తుంది. కాని ఉచితాలు ఎప్పటికీ తిరిగి రావు. ఆరోగ్యం, విద్య, ప్రభుత్వ సేవలు అందించడాన్ని అభివృద్ధికి ససూచికలుగా చూడాలి. ఆర్థిక వ్యవస్థ ఆరోగ్యవంతం కావడానికి తోడ్పడతాయి. సంక్షేమ వ్యయం, సబ్సిడీలు, ఉచితాలకూ మధ్య సరిహద్దులు రోజురోజుకూ చెరిగిపోతున్నాయి. సమాజంలో అట్టడుగు వర్గాలకు చేయూత నిచ్చేందుకు, విద్యను, నైపుణ్యాన్ని పెంపొందించేందుకు, ఆరోగ్య సంరక్షణ కల్పించేందుకు మాత్రమే సహాయం చేయాలన్న నిబంధనను ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు. అందుకే ఎంతకాలం హేతుబద్ధత లేకుండా ఈ ఉచితాలను కొనసాగిస్తారని సుప్రీంకోర్టు కూడా ప్రశ్నించింది. జమిలి ఎన్నికలు, ఉమ్మడి పౌరస్మృతి వంటివి వల్లిస్తున్న బీజేపీ ముందుగా ఇలాంటి ఉచతి పథకాల నిరోధనానికి చర్యలు తీసుకోవాలి.

# సరిహద్దుల్లో స్థిరంగానే పరిస్థితులు

న్యూఢిల్లీ,భారత్-పాక్ సరిహద్దుల్లో పరిస్థితి నిలకడగానే ఉందని భారత సైన్యం ప్రకటించింది. తాజాగా నేడు పాక్ కవ్వింపులకు గట్టిగా బుద్ధి చెప్పిన నేపథ్యంలో ఆర్మీ స్పందించింది. ఇక్కడ అస్థిర పరిస్థితులు నెలకొన్నట్లు వచ్చిన వార్తలను ఖండించింది. కాల్పుల విరమణ స్థిరంగా కొనసాగుతోందని పేర్కొంది. జమ్మూకశ్మీర్‌లో పూంఛ్ జిల్లా కృష్ణ ఘాటి సెక్టార్‌లో బుధవారం రాత్రి కాల్పుల విరమణ ఉల్లంఘన చోటుచేసుకుంది. నియంత్రణ రేఖ వెంబడి తార్కుండి ప్రాంతంలో ఉన్న ఫార్వర్డ్ పోస్ట్‌పై పాక్ సైన్యం కాల్పులను భారత బలగాలు తిప్పికొట్టాయి. వీటిల్లో శత్రువుల వైపు 'భారీగా ప్రాణనష్టం' జరిగిందని భద్రతా అధికారులు వెల్లడించారు. అయితే, మృతుల సంఖ్య వివరాలను మాత్రం స్పష్టంగా చెప్పలేదు. కాల్పుల విరమణ ఉల్లంఘనకు సంబంధించి ఈ ఏడాదిలో ఇదే తొలి ఘటన. అయితే, గత కొన్ని రోజులుగా వివిధ మార్గాల్లో పాక్ కవ్వింపులకు పాల్పడుతూనే ఉంది. ఫిబ్రవరి 4, 5 తేదీల మధ్య అర్ధరాత్రి కొంతమంది చొరబాటుదారులు భారత భూభాగంలోకి ప్రవేశించేందుకు ప్రయత్నించగా భారత సైన్యం వారిపై కాల్పులు జరిపింది. ఈ ఘటనలో ఏడుగురు హతమయ్యారు. వీరిలో కొందరు పాక్ భద్రతా సిబ్బంది ఉన్నట్లు సమాచారం. ఇక, ఫిబ్రవరి 8న రాజౌరీ సెక్టార్‌లో ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో ఓ సైనికుడికి గాయాలయ్యాయి. జమ్మూ కశ్మీర్‌లోని అఖ్నూర్ సెక్టార్ సమీపంలో నియంత్రణ రేఖ (ఎల్‌వోసీ) వద్ద మంగళవారం జరిగిన బాంబు పేలుడులో ఇద్దరు సైనికులు మరణించారు. మరొకరు గాయపడ్డారు. మృతుల్లో ఒకరు కెప్టెన్. 'భారత్-పాక్ సైన్యాల మధ్య పరస్పర అవగాహనతో కాల్పుల విరమణ ఒప్పందం చెక్కుచెదరకుండా కొనసాగుతోంది. సరిహద్దుల వద్ద కాల్పులు, ఐఈడీ పేలుడు వంటి ఘటనలతో కొంత కలకలం రేగింది. కానీ, ఇప్పటికే ఉద్రిక్తతలు తగ్గించేం దుకు ఏర్పాటుచేసిన వ్యవస్థతో పరిస్థితిని అదుపు చేశాము. ఎటువంటి భారీ క్యాలిబర్ ఆయుధాలతో కాల్పులు జరగలేదని భారత సైన్యం ఓ ప్రకటనలో వెల్లడించింది. చెదురుమదురు ఘటనలు మాత్రమే చోటు చేసుకొన్నాయన్న సైన్యం.. అసాధారణ పరిస్థితి నెలకొందన్న ప్రచారాన్ని తోసిపుచ్చింది. చిన్న ఘటనలు ఇక్కడ అసాధారణమేమీ కాదని తెలిపింది. భారత్ ఆందోళనలను పాక్ దృష్టికి తీసుకెళ్లామని పేర్కొంది. ప్రస్తుతం పరిస్థితి స్థిరంగా ఉందని పేర్కొంది. నియంత్రణ రేఖ వద్ద భారత సైన్యం పూర్తి అప్రమత్తతో ఉన్నట్లు వెల్లడించింది. నియంత్రణ రేఖ వద్ద పాకిస్థాన్



మరోసారి కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించింది. జమ్మూ కాశ్మీర్‌లోని పూంచ్ జిల్లాలోని నియంత్రణ రేఖ వద్ద బుధవారం సాయంత్రం పాకిస్తాన్ సైన్యం కాల్పుల విరమణను ఉల్లంఘించింది. పాకిస్తాన్ సైన్యం వరసగా అనేక రౌండ్ల కాల్పులు జరుపుతూ కవ్వింపు చర్యలకు పాల్పడటంతో.. భారత బలగాలు కూడా అందుకు ధీటుగా బదులిచ్చాయి. మన దేశ సైన్యం శత్రువుల కాల్పులను సమర్థంగా తిప్పికొట్టంతో దాయాది సైన్యం నుంచి కాల్పులు ఆగిపోయాయి. శత్రుసైన్యం తోకముడుచుకుని పారిపోయింది.భారత సైనికులను లక్ష్యంగా చేసుకోవడానికి ఉగ్రవాదులు ముళ్ల తీగల కంచె దగ్గర ఐఈడీని అమర్చారని వర్గాలు తెలిపాయి. పూంచ్ సెక్టార్‌లోని ఎల్ఓసీ వద్ద జరిగిన ల్యాండ్‌మైన్ పేలుడులో ఒక సైనికుడు గాయపడ్డాడని వర్గాలు తెలిపాయి. తాజాగా పాక్ బలగాలకు దుశ్చర్యకు ప్రతిగా భారత సైన్యం బదులిచ్చి దాయాది సైన్యానికి భారీ నష్టం కలిగించి చెమటలు పట్టించింది. అంతేకాదు.. శత్రుసైన్యం వైపు పెద్ద సంఖ్యలో ప్రాణాలు కోల్పోనట్లు వార్తలు వస్తున్నాయి.జమ్మూలోని అఖ్నూర్ ఎల్ఓసీ సమీపంలో ఉగ్రవాదులు ఐఈడీని అమర్చి పేల్చారు. ఈ దాడిలో ఒక భారత కెప్టెన్ సహా ఇద్దరు సైనికులు అమరులయ్యారు. ఒక సైనికుడు గాయపడ్డాడు. ఒక పక్క పాకీ ఆర్మీ వరస దాడులు చేస్తుంటే.. మరో పక్క ఉగ్రవాదులు చొరబాటు ప్రయత్నాలు చేస్తున్నారు. దీంతో పాకిస్థాన్ కుట్రలను నిలువరించేందుకు భారతసైనికులు నిఘా కఠినతరం చేశారు.

# గిరిజన జాతరలో బంగారమే నైవేద్యం...

వరంగల్,మేడారం జాతరలో బెల్లాన్నే బంగారంగా పిలుస్తారు. సమ్మక్క సారలమ్మ గద్దెల నుంచి కనీసం చిటికెడు బెల్లాన్నైనా ప్రసాదంగా తెచ్చుకోవాలని భక్తులు పోటీ పడుతుంటారు. ఎక్కడైనా దేవుళ్లకు నైవేద్యంగా పండ్లు, పదార్థాలను పెడుతుంటారు. బంగారాన్ని నైవేద్యంగా స్వీకరించే ఏకైక జాతర మేడారం మాత్రమే. వీటితో పాటు సమ్మక్క సారలమ్మలకు చీర, గాజులు, పసుపు కుంకు మలు చెల్లించి చల్లగ చూడమని వేడుకుంటారు.పూర్వం గిరిజనులు మాత్రమే జరుపుకునే ఈ జాతరకు ఇప్పుడు కోట్లాదిగా భక్తులు వస్తున్నారు. అయితే, జాతరకు వెళ్లేదారిలో దప్పిక, నీరసం రాకుండా బలవర్ధకమైన బెల్లాన్ని తమ వెంట తీసుకువెళ్లేవారు. గిరిజనులు ఎంతో ఇష్టంగా తీసుకునే బెల్లాన్నే అమ్మవా ర్లకు కూడా నైవేద్యంగా సమర్పించేవారు. వారు భక్తి శ్రద్ధలతో సమర్పించే ఈ నైవేద్యమే ఆ వనదేవతలకు బంగారంతో సమానంగా భావిస్తారని విశ్వశిస్తారు. బెల్లానికి అడవి బిడ్డలు ఎంతో ప్రాధాన్యాన్నిస్తారు. అమ్మవార్లకు సమర్పించేది కాబట్టి దీనినే కాలక్రమేణా బంగారంగా పిలువడం మొదలైందని చెప్తారు. కతీయుల కాలం నుంచే అమ్మవార్లకు ఇక్కడ బెల్లం సమర్పించడం జరుగుతుంది. పూర్వం చాలా దూరం నుంచి భక్తులు ప్రయాణించి ఎడ్ల బండ్ల మీదకెళ్లి వచ్చి అమ్మవార్ల దగ్గరికి చేరుకునేవారట. ఇక్కడే వారం లేదా పది రోజులు ఉండేవారట. ఆకలి వేసినప్పుడు త్వరగా శక్తిని అందించే బెల్లం పానకంతో తయారు చేసే ఆహారాన్ని తీసుకునేవారట. అందుకే అది అప్పటినుంచి చాలా విలువైనదిగా భావించి..



సమ్మక్క-సారలక్కకు సమర్పించడం ప్రారంభమైందని స్థానికులు చెబుతారు.రెండేళ్లకోమారు జాతర జరిగితే..ఏడాదికోమారు మినీ జాతర సాగుతుంది. అతిపెద్ద ఆదివాసీ జాతర మేడారం సమ్మక్క సారలమ్మ మినీ జాతర మళ్లీ మొదలైంది. వన దేవతల దర్శనం కోసం రాష్ట్రవ్యాప్తంగా భక్తులు మినీ మేడారం జాతరకు బయలుదేరి వెళ్తున్నారు. చల్లని తల్లులకు బంగారాన్ని గుట్టలుగా పోగుచేసి మొక్కులు తీర్చుకుంటున్నారు. పూర్వం గిరిజనులు మాత్రమే జరుపుకునే ఈ పండుగకు ఇప్పుడు ఎన్నో రాష్ట్రాల నుంచి భక్తులు వస్తున్నారు. వచ్చిన వారంతా అమ్మవార్లకు బంగారాన్ని సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది.

# ఢిల్లీలో అత్యాధునికంగా కేశవ్ కుంజ్



న్యూఢిల్లీ, దేశ రాజధానిలో అత్యాధునికంగా నిర్మించిన ఆర్ఎస్ఎస్ కార్యాలయం త్వరలోనే అందుబాటులోకి రానుంది. ఎన్నో ఏళ్లుగా దీనిని పూర్త ఇచేసేందుకు శ్రమిస్తున్నారు. రూ.150 కోట్ల వ్యయంతో నిర్మించిన 'రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్' కార్యాలయ పనులు దాదాపు పూర్తికావడంతో కార్యకలాపాలను తిరిగి అక్కడకు మార్చారు. 3.75 ఎకరాల స్థలంలో ఉన్న పాత రెండంతస్తుల కార్యాలయం 'కేశవ్ కుంజ్' స్థానంలో అయిదు లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంతో దీనిని నిర్మించారు. ఒక్కొక్కటి 13 అంతస్తుల్లో మూడు బ్లాకులు, 300 గదులు, కార్యాలయాలు, అధునాతన సమావేశ మందిరాలు దీనిలో ఉంటాయి.కరోనా అవాంతరాల వల్ల పనులు నిలిచిపోవడంతో ఇది పూర్తయ్యేందుకు ఎనిమిదేళ్ల సమయం పట్టింది. నూతన భవనం ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 19న నిర్వహించబోయే కార్యకర్తల సమ్మేళనానికి సంఘ్ అగ్రనేతలు మోహన్ భాగవత్, దత్తాత్రేయ హొళసబలె హాజరవుతారు. గుజరాత్ ఆర్కిటెక్ట్ అనూప్ దేవ్ సారథ్యంలో రూపొందించిన ఈ అద్భుతమైన భవనం పేరు 'కేశవ్‌కుంజ్'. కొత్తగా నిర్మించిన ఈ భవనంలో అత్యాధునిక సదుపాయాలు, ఆకర్షణీయంగా నిర్మించిన మూడు 13 అంతస్తుల భవనంలో ఫిబ్రవరి 19 నుంచి పార్టీ కార్యకలాపాలు మొదలుకానున్నాయి. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ కొత్త హెడ్ క్వార్టర్స్ పేరు 'కేశవ్ కుంజ్'. మూడు హై రైజ్ టవర్లకు సాధన, ప్రేరణ, అర్చన అని పేరు పెట్టారు. 13 అంతస్థులున్న ఈ బిల్డింగుల్లో అత్యాధునిక సౌకర్యాలతో నిర్మించిన 300లకు పైగా గదులున్నాయి. దాదాపు 8 ఏళ్ల నిర్మాణం అనంతరం మళ్లీ ఆర్ఎస్ఎస్ ఇందులోకి ప్రవేశించింది. ఆర్ఎస్ఎస్ ఛీఫ్ మోహన్ భగత్ ఆధ్వర్యంలో ఈ నెల 19న కార్య సేవకుల సమావేశం అందులో జరగబోతోంది. ఆఫీస్ కార్యకలాపాలకు సాధన బిల్డింగ్,10 వ అంతస్తులో 8,500 పుస్తకాలతో లైబ్రరీ. ప్రేరణ టవర్ లో మొదటి అంతస్తులో హనుమాన్ టెంపుల్ ఉండగా అర్చన టవర్ కార్యసేవకులకు ఉద్దేశించింది. కొత్త భవనంలో 3 పెద్ద ఆడిటోరియాలు ఏర్పాటుచేశారు. అందులో ఒకటి విశ్వ హిందూ పరిషత్ నాయకుడు అశోక్ శింఘాల్ పేరిట 450 సీట్లతో నెలకొల్పగా.. 650 సీట్లూ, 250 సీట్లతో మరో రెండు ఆడిటోరియం లను నిర్మించారు. ఎకో ఫ్రెండ్లీ బిల్డింగ్‌లో సోలార్ విద్యుత్, వుడ్ బదులు గ్రానైట్ ఫ్రేంస్ ఏర్పాటు చేశారు. ప్రేరణ, అర్చన టవర్ల మధ్య ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకులు డాక్టర్ హెగ్డేవార్ విగ్రహం నెలకొల్పారు. బీజేపీ సైద్ధాంతిక గురువు ఆర్ఎస్ఎస్ హెడ్ క్వార్టర్స్ 1939 లో నాగ్‌పూర్‌లో తన కార్యకలాపాలను ప్రారంభించింది. 1961 లో దేశరాజధాని ఢిల్లీలోని చిన్న ఇంటికి మార్చింది. 1969, 1980లో ఒకటి, రెండు అస్తులను నిర్మించుకొని అందులోనే కార్యకలాపాలను కొనసాగిస్తూ వచ్చింది. మారిన అవసరాలు, పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని దాదాపు 4 ఎకరాల విస్తీర్ణంలో కొత్త భవనం నిర్మాణానికి 2018 లో మోహన్ భగత్ శంకుస్థాపన చేశారు. కేశవ్ కుంజ్ నిర్మాణానికి అయిన ఖర్చు అక్షరాలా రూ.150 కోట్లు. రూ.5 నుంచి మొదలుకుని 75వేల మంది ఈ నిర్మాణం కోసం విరాళాలు అందించారని సమాచారం.

# వ్యవసాయరంగం పురోగమిస్తేనే అభివృద్ధి



న్యూఢిల్లీ, దేశంలో వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాలను అభివృద్ధి చేస్తేనే అర్థికవ్యవస్థ బలోపేతం కావడంతో పాటు, దేశంలోని ప్రజలకు తిండిగింజలకు కొదవ లేకుండా పోతోంది. అలా చేయలేనంత కాలం ఈ దేశం ఆర్థికంగా పురోగమించదని నిపుణులు పదేపదే సూచిస్తున్నా..అందుకు అనుగుణంగా అడుగులు వేయడం లేదు. దేశ జనాభాకు అనుగుణంగా అవసరమైన పంటలను ప్రోత్సహిం చాల్సి ఉంది. పంటల దిగుబడులు పెంచి, విదేశ్యాల నుంచి దిగుమతులను తగ్గించుకోవడం కూడా ముఖ్యం. ముఖ్యంగా వ్యవసాయ పంటల దిగుమతతును పూర్తిగా తగ్గించుకుంటేనే మేలు. వ్యవసాయ దిగుబడులను తగ్గించి, ఎగుమతులను పెంచుకోవాలి. వ్యవసాయాధారిత పరిశ్రమలను ప్రోత్సహించాలన్న సూచనలు పెడచెవిన పెడుతున్నారు. నదుల అనుసంధానం జరగడం లేదు. పూర్తి విద్యుత్ ఉత్పత్తి దిశగా పెట్టుబడులు రావడం లేదు. మన దేశం అభివృద్ధి సాధించాలంటే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉండాలి. మోడీఅధికారంలోకి వచ్చిన కొత్తలో వ్యవసాయాన్ని అభివృద్ధి చేసి, రైతుల ఆదాయాన్ని రెండింతలు చేస్తానన్న మోడీ హామీ పదేళ్లయినా అమలు కావడం లేదు. దేశ జనాభాలో 60 శాతం మందికి పైగా వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. అయినా ఈ రంగాన్ని పైకి తీసుకుని రావడం, వ్యవసాయాధారిత పరిశ్రమలను ప్రోత్సహించడం జరగడం లేదు. పప్పుల ధరలు పెరుగుతున్నా, మనదేశంలో పప్పు పంటలను ప్రోత్సహించడం లేదు. నూనె ధరలు పెరుగుతున్నా, నూనెగింజల పంటలకు ప్రోత్సాహం దక్కడం లేదు. వేగంగా దిగజారిపోతున్న వ్యవసాయ రంగాన్ని ఆదుకోవలసి వుంది. కానీ అలాంటి ప్రయత్నాలు జరగడం లేదు. పంటల పెట్టుబడి సహాయం పెంచకుండా, కనీస మద్దతు ధర, ఉచిత బీమా అమలు చేయకుండా వ్యవసాయ సంక్షోభాన్ని బిజెపి ప్రభుత్వం మరింత తీవ్రం చేస్తున్నది. ఆహార సబ్సిడీ తగ్గించడంతో పేదలకు అందుతున్న రేషన్ సరుకుల కోటా తగ్గిపోతుంది. ఆకలి కేకలు పెరుగుతాయి. ఉపాధి పనులను వ్యవసాయానికి అనుబంధించాలన్న డిమాండ్ పట్టించుకోవడం లేదు. దేశంలో వ్యవసాయ కూలీలు దొరకడం లేదు. పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు దక్కడం లేదు. అలాగే సామాన్యులకు తిండిగింజలు దొరకడం లేదు. అధిక ధరలతో సామాన్యులు ఉప్పులు, పప్పులు కొనుక్కోలేక పోతున్నారు. ఈ సమస్యలను పార్లమెంటు చర్చించదు. బయటా చర్చించం లేదు. దేశంలో నిరుద్యోగ తీవ్రత చాలా ఎక్కువగా వుంది. దేశంలో పని చేయగలిగిన శ్రామికుల సంఖ్య 64 శాతానికి పెరిగిందని, కేవలం 37 శాతం మందికి మాత్రమే పనులు దొరికాయని ఓ నివేదిక తెలిపింది. యువతకు ఉపాధి కల్పించడం దేశం ఎదుర్కొంటున్న అతి పెద్ద సవాల్‌గా మారింది. సాంకేతిక పరిజ్ఞానం, కృత్రిమ మేధ ప్రభావంతో నిరుద్యోగం మరింత తీవ్రం కానుంది. ఐటి సేవల రంగాలలో తక్కువ నైపుణ్యం ఉంటే చాలన్న రీతిలో సాగుతోంది. ఐటి కంపెనీలు కూడా ఉద్యోగులను ఉన్న పళంగా తీసేస్తున్నాయి. ఈ క్రమంలో వ్యవసాయానుబంధ రంగాలను బలోపేతం చేయడం మినహా మరో గత్యంతరం లేదు. ప్రధాని మోడీ చెబుతున్నట్లుగా 2047 నాటికి దేశం సమగ్రంగా అభివృద్ధి చెందాలంటే విద్యారంగం, వ్యవసాయరంగం కీలకమని నిపుణులు సూచిస్తున్నారు. ఆదాయం నుండి విద్య, వైద్యానికి చేసే ఖర్చులు పెరిగిపోయాయి. ఉపాధి అవకాశాలు తగ్గిపోవడంతో పాటు పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలు ప్రజల జీవితాలను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి.ఆర్థిక అంతరాలను తగ్గించడానికి సంపన్నుల మీద పన్నులు వేయడానికి మోడీ ప్రభుత్వం సిద్ధంగా లేదు. పేదరికం లేని సమాజం కోసం ప్రణాళికలు అమలు చేయడం లేదు. వ్యవసాయ రంగం నిర్లక్ష్యానికి గురి కావడంతో ఆహారభద్రత కూడా లేకుండా పోతున్నది.

# సైకిల్ ఎక్కేసిన నాని,మరో ఇద్దరు మాటేంటి?

అమరావతి,ఏపీలో రాజకీయాలు వేగంగా మారిపోతున్నాయి. ఎవరు.. ఎప్పుడు.. ఏ పార్టీలో ఉంటారో తెలియని పరిస్థితి నెలకొందవి. ముఖ్యంగా వైసీపీ నుంచి వలసలు జోరందుకుంటున్నాయి. ఇప్పటికే ఆ పార్టీకి చాలామంది నేతలు దూరంగా ఉన్నారు. జరుగుతున్న పరిణామాలను గమనిస్తున్నారు. అధినేత వ్యవహారశైలి మారకుంటే కష్టమని భావించి వలస పోతున్నారు. త్రిమూర్తుల నానిలో ఒకరు సైకిల్ ఎక్కేశారు. మరో ఇద్దరు మాటేంటి? అన్నది ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది.

ఎవరా త్రిమూర్తులు?

ఏపీలో అధికారం పోయిన తర్వాత వైసీపీ నేతలు తలో దిక్కు చెదిరిపోతున్నారు. వైసీపీ త్రిమూర్తులుగా చెప్పుకునే వారిలో ముగ్గురు నానీలు ఉండేవారు. ఆళ్లనాని, పేర్ని నాని, కొడాలి నాని. వైసీపీ హయాంలో ముగ్గురు మంత్రులుగా కొనసాగారు. ఆ తర్వాత ఇద్దరు జగన్ కేబినెట్ నుంచి డ్రాపయ్యారు. మొన్నటి ఎన్నికల తర్వాత ఆ ముగ్గురు తలో దిక్కు చెదిరిపోతున్నారు.ముందుగా బయటకు వచ్చేశారు ఏలూరుకి చెందిన ఆళ్ల నాని. వైసీపీ అధికారం పోయిన మూడునెలలకే ఆయన ఆ పార్టీ రాజీనామా చేశారు మాజీ మంత్రి ఆళ్ల నాని. ఆ తర్వాత ఆయన చూపు టీడీపీపై పడింది. ఆళ్ల నాని రాకను ఆ జిల్లాకు చెందిన కొందరు టీడీపీ నేతలు వ్యతిరేకించారు. ఆయన వస్తే ఊరుకునేది లేదని తెగేసి చెప్పారు.ఆ జిల్లా పరిణామాలపై ఫోకస్ చేసింది టీడీపీ హైకమాండ్. అక్కడి నుంచి నివేదికలు తెప్పించుకుని జిల్లా నేతలతో మంతనాలు సాగించింది. చివరకు నేతలంతా కూల్ అయ్యారు. ఈ క్రమంలో గురువారం సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో సైకిల్ కండువాను మెడలో వేసుకున్నారు ఆళ్ల నాని. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు, ఏపీ టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, వెస్ట్ గోదావరి జిల్లాలతో సమావేశం అయ్యారు.పార్టీలో ఎలాంటి విభేదాలు లేకుండా నేతలంతా కలిసి పని చేయాలని సూచన చేశారట ముఖ్యమంత్రి. కార్యకర్తల మధ్య సమస్యలు ఏమాత్రం పెద్దది కాకుండా మీరే పరిష్కరించుకోవాలని సలహా ఇచ్చినట్టు అంతర్గత సమాచారం. నేతలందరికీ పార్టీ న్యాయం చేస్తుందని చెప్పకనే చెప్పారు. ఆళ్ల నాని మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. వైసీపీ ప్రభుత్వంలో డిప్యూటీ



సీఎం, ఆరోగ్యశాఖ మంత్రిగా ఆయన పని చేశారు. ఏలూరు జిల్లా వైసీపీ అధ్యక్షుడిగా ఉన్న ఆయన, మారిన రాజకీయాల పరిణామాల నేపథ్యంలో సభ్యత్వానికి, పార్టీకి మూడు నెలల కిందట రాజీనామా చేసిన విషయం తెల్సిందే. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏలూరు నియోజకవర్గంలోని వైసీపీ నేతలంతా విడతల వారీగా టీడీపీలో చేరిపోయారు. జెడ్పీ ఛైర్మన్, ఆమె భర్త, కార్పొరేటర్లు ఇలా అందరూ సైకిల్ ఎక్కేశారు.చివరకు మాజీ మంత్రి ఆళ్ల నాని వంతైంది. ఆయనకు పార్టీలో ఎలాంటి బాధ్యతలు సీఎం చంద్రబాబు అప్పగిస్తారనేది ఆసక్తిగా మారింది.ఇక వైసీపీ మరో ఇద్దరు నానిలు ఉన్నారు. ఒకరు పేర్ని నాని కాగా, మరొకరు కొడాలి నాని. టీడీపీ వీరిద్దరు బద్ధ శత్రువులు. ఒకరు డైరెక్ట్ గా సైకిల్ పార్టీని టార్గెట్ చేస్తే.. మరొకరు ఇండైరెక్ట్ గా చేశారు. రేషన్ బియ్యం వ్యవహారంలో ఒకరు చిక్కుకున్నారు. మరొక నాని రూటు ఎటున్నది ఆసక్తికరంగా మారింది. ఏమో రేపటి రోజున వీరిద్దరు బీజేపీలో చేరినా ఆశ్చర్యపోనక్కర్లేదనే గుసగుసలు వినిపిస్తున్నాయి.

## హైదరాబాద్‌లో గూగుల్ ఎఐ సెంటర్ ఏర్పాటు

హైదరాబాద్,హైదరాబాద్‌లో గూగుల్ ఎఐ సెంటర్ ఏర్పాటుకు ముందుకు వచ్చింది. ఈ మేరకు సిఎం రేవంత్ సమక్షంలో ప్రభుత్వంతో గూగుల్ ప్రతినిధులు ఒప్పందం కుదుర్చుకుంది. టి హబ్ సెంటర్‌లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సిఎం రేవంత్, ఐటిశాఖ మంత్రి శ్రీధర్ బాఉబ, సెక్రటరీ జయేశ్ రంజన్,

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com